# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం28 సెప్టెంబర్2024

Digital Edition


## విద్యార్థులకు రేవంత్ సర్కారు గుడ్‌న్యూస్

**ప్రజా గొంతుక డెస్క్**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రేవంత్ రెడ్డి సర్కారు శుభవార్త చెప్పింది. పర్యాటక, చారిత్రక ప్రాంతాలను విద్యార్థులు ఉచితంగా సందర్శించే అవకాశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారు. 'తెలంగాణ దర్శిని' పేరుతో ఈ మేరకు కొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు ఇప్పటికే జారీ అయ్యాయి.విద్యార్థులు తరగతి గదిలో కూర్చొని విషయాలను పాఠాలుగా వినడం కంటే ప్రత్యక్షంగా చూసి అనుభవించడం వల్ల ఎక్కువ జ్ఞానాన్ని పొందుతారనే శాస్త్రీయ నిరూపణలున్న నేపథ్యంలో చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తలపెట్టారు. ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం రేవంత్.. తెలంగాణ దర్శిని పోస్టర్ ను ఆవిష్కరించారు.రెండో తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్థులను కేటగిరీలుగా విభజించి, ఆయా ప్రాంతాల్లోని పర్యాటక క్షేత్రాలను చూపిస్తారు. రవాణా, ఇతరత్రా ఖర్చుల కోసం ప్రభుత్వం రూ12.10 కోట్ల నిధులు విడుదల చేసింది. తొలి దశలో 1 లక్ష మంది విద్యార్థులను పర్యాటక స్థలాలకు తీసుకెళ్లాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నోడల్ ఆఫీసర్లు నియమించే కమిటీలు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయి. తెలంగాణ దర్శినికి సంబంధించిన విధివిధానాలను జీవోలో పొందుపర్చారు.

## హైదరాబాద్ లో రాష్ట్రపతి పర్యటన



**ప్రజా గొంతుక డెస్క్**

నేడు 28న (శనివారం) రాష్ట్రపతి ద్రౌపదిముర్ము హైదరాబాద్కు రానున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా మినిస్టర్ ఇన్ వెయిటింగ్గా మంత్రి సీతక్కను తెలంగాణ ప్రభుత్వం నామినేట్ చేసింది. రాష్ట్రపతికి స్వాగతం పలకడం నుంచి ఆమె నగరం విడిచి వెళ్లే వరకు రాష్ట్రపతి వెంటే వుండనున్నారు సీతక్క. రాష్ట్రపతి పర్యటనలో ఎక్కడా ఏ చిన్న అసౌకర్యం చేయనున్నారు. కలగకుండా కార్యక్రమాలను సమన్వయం చేశారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 9 గంటల నుంచి బేగంపేట, హెచ్పీఎస్, పీఎన్టీ జంక్షన్, రసూల్పురా, సీటీవో ప్లాజా, టివోలి, కారా?నా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని తెలిపారు.

## హైడ్రాపై తెలంగాణ హైకోర్టు సీరియస్..

### రంగనాథ్ కోర్టుకు రావాల్సిందే !

**ప్రజా గొంతుక డెస్క్**




హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఊహించిన షాక్ తగిలింది. హైడ్రా పై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయింది.హైడ్రా కమిషనర్ రంగనాథ్ కోర్టులో హాజరవ్వాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. వచ్చే సోమవారం ఉదయం 10.30 గంటలకు హాజరవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఆదేశాలు ఇచ్చింది తెలంగాణ హైకోర్టు.కోర్టులో పెండింగ్లో ఉన్న భవనాన్ని ఎలా కూలుస్తారని హైకోర్టు ప్రశ్నించడం జరిగింది. అమీన్పూర్లో ఇటీవల ఓ భవనాన్ని కూల్చేసింది హైడ్రా సిబ్బంది. వ్యక్తిగతంగా లేదా వర్చువల్గా కోర్టుకు సమాధానం చెప్పాలన్న హైకోర్టు... హైడ్రా కమిషనర్ రంగనాథ్ కోర్టులో హాజరవ్వాలని ఆదేశాలు ఇచ్చింది.

## హైదరాబాద్ టూ అయోధ్య..

### 30 గంటలు కాదు.. ఇకపై రెండున్నర గంటలే

**ప్రజా గొంతుక డెస్క్**




అయోధ్య వెళ్లే భక్తులకు గుడ్న్యూస్.. ఇకపై హైదరాబాద్ నుంచి అయోధ్య వెళ్లాలంటే 30 గంటల సుదీర్ఘ ప్రయాణంతో పన్లేదు. కేవలం రెండున్నర గంటలే చాలు. ప్రజల డిమాండ్కు తగ్గట్టుగా హైదరాబాద్ నుంచి అయోధ్య..అయోధ్య వెళ్లే భక్తులకు గుడ్న్యూస్.. ఇకపై హైదరాబాద్ నుంచి అయోధ్య వెళ్లాలంటే 30 గంటల సుదీర్ఘ ప్రయాణంతో పన్లేదు. కేవలం రెండున్నర గంటలే చాలు. ప్రజల డిమాండ్కు తగ్గట్టుగా హైదరాబాద్ నుంచి అయోధ్య, కాన్పూర్, ప్రయాగరాజ్ ప్రాంతాలకు శుక్రవారం నుంచి వరుసగా విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 27 నుంచి హైదరాబాద్ టూ కాన్పూర్, హైదరాబాద్ టూ అయోధ్యకు మధ్య వారానికి 4 రోజులు విమాన సర్వీసులు కొనసాగనుండగా.. సెప్టెంబర్ 28 నుంచి హైదరాబాద్- ప్రయాగరాజ్, హైదరాబాద్-ఆగ్రా మధ్య వారానికి మూడు రోజులు విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి.

## గ్రేటర్ హైదరాబాద్ లో పోస్టర్లు బ్యాన్

**ప్రజా గొంతుక డెస్క్**




గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బ్యానర్లపై కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎలాంటి బ్యానర్లు అంటించవద్దని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పోస్టర్లు బ్యాన్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వాల్ పోస్టర్లు, వాల్ పెయింటింగ్స్ పై సీరియస్గా వ్యవహరించాలని సర్క్యులర్ జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. అంతేకాకుండా.. సినిమా థియేటర్ వాళ్ళు కూడ ఎక్కడా పోస్టర్లు అతికించకుండ చూడాలని డిప్యూటీ కమిషనర్లకు ఆదేశించారు కమిషనర్ ఆమ్రపాలి. ఒకవేళ పోస్టర్లు వేస్తే మాత్రం జరిమానా విధించాలని కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించారు.

## రుణమాఫీ జరిగే వరకు నేను నిద్రపోను, రేవంత్ రెడ్డిని నిద్రపోనీయను.

**ప్రజా గొంతుక డెస్క్**



రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ జరిగే వరకు తాను నిద్రపోనని, సీఎం రేవంత్ రెడ్డిని నిద్రపోనీయనని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్రావు అన్నారు. రైతుబంధు కేసీఆర్ హయంలో నాట్లకు అందిస్తే, ఈ ప్రభుత్వం పంట కోతకు వచ్చినా రైతుబంధు రాలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయంలో దొంగరాత్రి కరెంట్ ఇస్తుంటే.. కేసీఆర్ కడుపు నిండా కరెంట్ ఇచ్చారని అన్నారు.నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు ధర్నా చేపట్టారు. రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా లో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు 2 లక్షల రుణమాఫీ జరిగే వరకు నేను నిద్రపోను, రేవంత్ రెడ్డిని నిద్రపోనీయను. రైతుబంధు కేసీఆర్ హయంలో నాట్లకు అందిస్తే, ప్రభుత్వం పంట కోతకు వచ్చినా రైతుబంధు రాలేదు. కాంగ్రెస్ హయంలో దొంగరాత్రి కరెంట్ ఇస్తుంది.. కేసీఆర్ కడుపు నిండా కరెంట్ ఇచ్చిండు.కేసీఆర్ ఉండగా 24 గంటల కరెంటు వచ్చింది.. ఇప్పుడు ఎందుకు వస్తలేదు. కరోనా సమయంలోనూ రైతు బంధు టైంకు ఇచ్చినం.వీళ్ళకేం పుట్టింది ఇప్పుడు.. కోతలు కొస్తున్నా రైతు బందు రావడం లేదు.రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి..ఈ వానాకాలం రూ. 7,500 లేదు.. గతంలో ఇచ్చిన రూ. 5 వేలు లేదు.రైతు బంధు ఇవ్వకుండా రైతుల్ని అప్పుల పాలు చేస్తున్నారు.

## హైడ్రా పేరుతో ప్రభుత్వం హైడ్రామా

**ప్రజా గొంతుక డెస్క్**



హైడ్రా పై అల్వాల్ లో బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ పనితీరు తెలుసుకోవడానికి ఆరేళ్ల సమయం పడితే... రేవంత్ రెడ్డి పాలన తెలుసుకోవడానికి కేవలం ఆరు నెలల్లోనే తెలిసిపోయిందన్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం హైడ్రామా చేస్తుందన్నారు.ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా లక్షల కోట్లు పెట్టిమూసీ సుందరీకరణ చేస్తానంటూ, స్థానికుల గూడు

చెదరగొట్టే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందనిమండిపడ్డారు. అల్వాల్ జొన్న బండలో ఏడు దశాబ్దకాలాల నుండి, ఉన్న వడ్డెర వర్గానికి చెందిన వారికినోటీసులు ఇచ్చి ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తుందని, ఈ నోటీసులకు ఎవరూ భయపడాల్సినఅవసరం లేదని, తాను అండగా ఉంటానని అక్కడ ఉన్నవారికి హామీ ఇచ్చారు.శని, ఆదివారాలు, సెలవు దినాలు చూసుకుని నిజాం సర్కార్ కంటే దుర్మార్గంగా కూల్చివేతలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కోసమే ఉం ఇందిరమ్మ ఇల్లు కట్టించామని చెప్పుకునే కాంగ్రెస్ షా పేదలు కట్టుకున్న ఇళ్లకు ఎమ్మార్వో లతో నోటీసులు ఇప్పించడం బాధాకరమని ఈటల రాజేందర్ తెలిపారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరు

కృషి చేయాలి. జిల్లా కలెక్టర్. ఆశిష్. సంఘ్వాన్.

ప్రజా గొంతుక ప్రతినిధి . కామారెడ్డి (కరుణాకర్) సెప్టెంబర్ 27.24



కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కామారెడ్డి బస్ స్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి చందర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సుజాత, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:వెంకటాపురం

మాజీ మంత్రి వర్యులు శ్రీ సంభాని చంద్ర శేఖర్ వారి సమక్షంతో కాంగ్రెస్ పార్టీ లో చేరిక కె కిరణ్ కుమార్ వర్మ మరియు మంచాన నరసింహారావు



తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పొదెం వీరయ్య మరియు మాజీ మంత్రివర్యులు శ్రీ సంబాని చంద్రశేఖర్ సమక్షంలో హైదరాబాదులోని పొదెం వీరయ్య క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకటాపురం మండలం ముఖ్య నాయకులు కే కిరణ్ కుమార్ వర్మ మరియు మంచన నరసింహారావు ... ఈ సందర్భంగా వారు పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, నిష్కల్మషమైన వ్యక్తి పొదెం వీరయ్య సమక్షంలో మరియు గౌరవ మాజీ మంత్రివర్యులు శ్రీ సంభాని చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని, భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేయడానికి వారి సిద్ధంగా ఉన్నట్టు, పెద్దఎత్తున వివిధ పార్టీ కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలియజేయడం జరిగింది

# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి

ప్రజా గొంతుక/ కేసముద్రం /సెప్టెంబర్ /27



కేసముద్రం మండలం అంబేద్కర్ సెంటర్లో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమం బీసీ జాక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జాక్ చైర్మన్ కొలిపాక వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారు స్వతంత్ర సమరయోధు ల క్విట్ ఇండియా ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాల్గొన్నారు. న్యాయవాద వృత్తిని చేపట్టినాడు .తెలంగాణ స్వతంత్ర సమరంలో పోరాటం పాల్గొని తన యొక్క శక్త యుక్తులను ప్రదర్శించి, తెలంగాణ ఉద్యమాన్ని ఉన్నత స్థితిలో తీసుకొచ్చినాడు. తన యొక్క ఇంటిని తెలంగాణ ఆఫీసుకు జలదృశ్యంగా ఇచ్చినవాడు .గొప్ప మేధావి , మంత్రి ,ఎమ్మెల్యే ఉపముఖ్యమంత్రిని తృణప్రాయంగా వదిలిన గొప్ప త్యాగశీలి. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనలో రానున్న బీసీ ఉద్యమంలో బీసీ అంతా ఎగతాడి మీదికి వచ్చి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల నరసయ్య గారు, మామిడాల శ్రీనివాస్ గారు, ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి కంచెం వెంకన్న గారు ,పోకల శ్రీనివాస్ గారు మేరు సంఘం నుంచి రాయబారపు సురేందర్, చామకూర నరసయ్య, మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద గోపి గారు, గండి శ్రీనివాస్ గారు ,సామల లక్ష్మీనారాయణ గారు, అంబటి నాగమల్లు, చారి గుబ వెంకన్న గారు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మహాత్ముడు కొండా లక్ష్మణ్ బాపూజీ

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఋ-చేకూరి గణేష్ మాదిగ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :సెప్టెంబర్ 27: షేక్ షాకీర్: నల్గొండ జిల్లా



నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దేశ స్వతంత్ర పోరాటంలో,తెలంగాణ తొలి మలిదశ పోరాటంలో మంత్రి పదవిని సైతం త్యాగం చేసి జీవితాంతం తెలంగాణ కోసం పోరాడిన మహాత్ముడు కొండా లక్ష్మణ్ బాపూజీ గారని 97 ఏళ్ల వయసులో ఢిల్లీ కేంద్రంగా ఆమరణ నిరాహార దీక్ష చేసినటువంటి త్యాగశీలి బాపూజీ గరని ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని నేటి తరం యువకులు రాజకీయ నాయకులు లక్ష్మణ్ బాపూజీ ఆదర్శంగా తీసుకొని పరిపాలన చేయాల్సిన అవసరం ఉందని పెద్ద కాపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర బాపూజీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ , ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మర్రి జలంధర్ రెడ్డి, కందిమళ్ళ శిశుపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి నాయకులు తాటి చంద్రమౌళి,పున్న విష్ణు, గంజి శ్రీను,చేకూరి మల్లేష్ సాగర్ల రాజు తదితరులు పాల్గొన్నారు

# స్మార్ట్ మీటర్లు అంటే ఏమిటి?




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఇప్పటి వరకు మనం ఉపయోగిస్తున్న సంప్రదాయ ఎలక్ట్రిక్ మీటర్లు వలన కరెంటు వినియోగాన్ని కొంత మేర నిశ్చితంగా కొలవగలిగినప్పటికీ, సమకాలీన పరిసరాల్లో ఆ మీటర్ల వినియోగం తగినంత కాదు.మనం సరికొత్త అవసరాలను తీర్చుకోవాలంటే, శక్తి వినియోగంలో సౌలభ్యాన్ని, నాణ్యతను, మరియు స్థిరత్వాన్ని పరిగణలోకి తీసుకుని పని చేయగల మీటర్లు అవసరం. ఇక్కడే స్మార్ట్ మీటర్లు ప్రాధాన్యతను.సంతరించుకుంటాయి.స్మార్ట్ మీటర్లు, సంప్రదాయ మీటర్ల స్థానంలో తీసుకుని శక్తి పంపిణీ వ్యవస్థను మరింత సమర్ధవంతంగా, వినియోగదారులకు స్థిరత్వం కలిగిన సరఫరాను అందించేలా రూపొందించబడ్డాయి.సంప్రదాయ ఎలక్ట్రిక్ మీటర్ల మాదిరిగానే, స్మార్ట్ మీటర్ కూడా మీ శక్తి వినియోగాన్ని కొలుస్తుంది, పర్యవేక్షిస్తుంది, మరియు నమోదు చేస్తుంది. అయితే, ముఖ్యమైన తేడా ఏమిటంటే, సంప్రదాయ మీటర్ కంటే స్మార్ట్ మీటర్ చాలా ఆధునికంగా పనిచేస్తుంది. స్మార్ట్ మీటర్ మీ వినియోగాన్ని తక్షణంగా మీ శక్తి సరఫరాదారుడికి రహస్యంగా పంపుతుంది, దాంతో మీ మీటర్‌ను చదవడానికి ఎవరి అవసరమూ ఉండదు.ఇది కేవలం మీ వినియోగాన్ని మాత్రమే కాదు, ఎప్పటికప్పుడు 15 నిమిషాల వ్యవధిలో సమాచారం పంపడం ద్వారా వినియోగ డేటాను సులభంగా అందిస్తుంది. ఈ సాంకేతికత వినియోగదారులకు మీటర్ రీడర్ అవసరం లేకుండా వినియోగాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది.స్మార్ట్ మీటర్లు మీ ఇంటిలో, వాణిజ్య సంస్థల్లో లేదా పరిశ్రమల్లో శక్తి వినియోగాన్ని తక్షణంగా కొలుస్తాయి. వైరులేని సంకేతాల ద్వారా ఈ సమాచారం మీ శక్తి సరఫరాదారుకు పంపబడుతుంది, తద్వారా మీ శక్తి వినియోగాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం సులభమవుతుంది.

# ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వలిగొండ సెప్టెంబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి




వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉద్యమకారులు ఫోరం జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి హర్ష ద్వానాల మధ్య వేడుకలు జరిపారు. అనంతరం అలాగే ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ అనేక త్యాగాలతో బలిదానాలతోటి రాష్ట్రాన్ని సాధిస్తే నేటి వరకు ఉద్యమకారులకు గుర్తింపు లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారుల ఆశలు చిగురుస్తున్నాయని వెంటనే ముఖ్యమంత్రి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల అధ్యక్షుడు మారగొని శ్రీనివాస్ గౌడ్ ,ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జోగు అంజయ్య,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ,సీనియర్ నాయకులు శీలం స్వామి,మల్లం వెంకటేశం,బత్తిని రవి,రమేష్,గంధ మల్లబాలయ్య, కన్నె కంటి శ్రీనివాసచారి,మంటి లింగయ్య,కదిరేని స్వామి, సురుపంగా గణేష్,కీర్తి కలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలోవున్న ప్రతి కుటుంబనికి అండగా మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 27:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామంలో వంకి పోచమ్మ కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు శివంపేట తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలను స్థానిక బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ జంగం దేవలింగం, మాజీ ఎంపిటిసి ఆకుల ఇంద్ర శ్రీనివాస్, వంకి అంజయ్య ఉప్పరి నర్సింలు ,వంకి అశోక్, వంకి శ్రీనివాస్, వంకి అశోక్ , అంకర్ల వీరయ్య, రాయేల్లి నరేష్, గొల్ల మధు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో స్థానిక డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ, ఆందోళన చివరి శ్వాస వరకు స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా తపించిన తెలంగాణ ఉద్యమ దిక్సూచి మాజీ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా సామాజిక తెలంగాణ కోసం అందరం కృషి చేయాలని కోరారు. మూడు తరాల ఉద్యమ నేత పోరాటాలనే ఉగ్గుపాలుగా జీవించిన వ్యక్తి బాపూజీని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సలీం, సంపత్, రంజిత్, కుమార్ ,లింగయ్య ,రాజు మురళి మహేందర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ తహసిల్దార్ కార్యాలయము ఆధ్వర్యంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి తహసిల్దార్, రాయికల్ యం.ఎ. ఖయ్యుం, నాయబ్ తహసిల్దార్, జే.గణేష్, సీనియర్ సహాయకులు బి.రమేష్, మండల గిర్దావార్-1,దేవదాస్, మండల గిర్దావార్-2 ,పద్మయ్య మరియు కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## హాలియా పురపాలక సంఘ కార్యాలయం నందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:సెప్టెంబర్ 27: షేక్ షాకీర్ :హాలియా




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పురపాలక సంఘం హాలియా సమావేశ మందిరం నందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గా రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో 3 వ వార్డు కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాసులు ,8 వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ నాయక్ ,మేనేజర్ అబ్దుల్ రషీద్ , ఆర్వో డి శ్రీధర్ రెడ్డి, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# హైడ్రా తో పేదలు బతుకులు చిద్రం



### కేంద్ర ప్రభుత్వం స్పందించి హైడ్రా ను ఆపాలి

### సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్27) సూర్యాపేట: రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాతో నివాస గృహాలు కూల్చివేతకు గురైన పేదల బతుకులు చిద్రమవుతున్నాయని వెంటనే హైడ్రాను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో అధికారులు ఇళ్లను మార్కింగ్ చేయడానికి వస్తే స్థానిక ప్రజలు అడ్డుకున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు కోల్పోవడంతో ఎంతోమంది నిరుపేదలు ప్రజలు దిక్కుతోచని పరిస్థితుల్లో నిరాశ్రయులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రజల కన్నీటికి కారణమయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో హైడ్రమాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా తో ఎంతోమంది తమ నివాసాలను కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్నారని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైడ్రా కొనసాగితే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల ఇళ్లను కూల్చితే పేదల ఆత్మహత్యలతోపాటు పేదల తిరుగుబాటు కూడా ప్రభుత్వం చవిచూడక తప్పదని హెచ్చరించారు. బడా నాయకుల ఆస్తులను కాపాడుతున్న రేవంత్ రెడ్డి పేదల ఇండ్లను కూల్చడం విడ్డూరంగా ఉందన్నారు. హైడ్రా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో హైడ్రా పేరుతో నిరుపేదల, ప్రజలపై జరుగుతున్న దాడులపై రాష్ట్ర ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చొరవ తీసుకొని ప్రజలను కాపాడడంతోపాటు హైడ్రాను ఆపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సహాదరుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు పట్టేటి కిరణ్, షాప్ వెంకట్ రెడ్డి, పట్టణ కార్యదర్శి అయిత గాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, ఎండి రషీద్, శేఖర్, నీలయ్య, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేసిన వెంకట్రాంరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 27:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,కొంతన్ పల్లి గ్రామానికి చెందిన వెంకీ పోచమ్మ గత కొన్ని రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది. ఈ సంఘటన గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఆపద్బాంధవుడు. శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం వెంకట్రాంరెడ్డి గారి తల్లి చింతల నరసమ్మ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గొల్ల మధు యాదవ్,చింతల దుర్గారెడ్డి, బొల్లారం కుమార్, గొల్ల యాదగిరి,వంకి శ్రీనివాస్, కాలకంటి నాగరాజ్, వంకి అశోక్,ప్రశాంత్,శ్రీధర్,వెంకటేష్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవుల ప్రత్యేక హెూదాకై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిషన్‌కు

రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ ప్రాంతాలనుండి నివేదికలు పెద్ద ఎత్తున సమర్పించాలి

రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో కోటి సంతకాల సేకరణ చేపడతాం

తెలంగాణా రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్

సూర్యాపేట పాస్టర్స్ గౌరవ సలహాదారులు బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు



శుక్రవారం 27 సెప్టెంబర్ : సూర్యాపేట మున్సిపాలిటీ కేంద్రం నందు,బి బి గూడెం రిచ్ ఇండియా చర్చ్ నందు సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ ప్రధాన కార్యదర్శి రెవ. దారావత్ లాకు నాయక్, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్ ఆధ్వర్యంలో సూర్యాపేట నియోజకవర్గ మరియు పట్టణ సమావేశం ఏర్పాటు చేయగా ఈ యొక్క సమావేశంనికి ముఖ్య అతిదులుగా సూర్యాపేట పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్ సాల్మాన్ రాజు (మన్నా చర్చ్ )పాల్గొని దైవ వర్తమానం అందించారు. అనంతరం సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్రైస్తవం, ముస్లిం మతాల్లోకి మారిన దళితులకు ఎస్సీ హెూదా కల్పించే అంశంపై అధ్యయనానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కేజీ బాలకృష్ణన్ నేతృత్వంలో కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ,దళిత క్రిస్టియన్లను, దళిత ముస్లింలకు షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ) రిజర్వేషన్ హెూదా అంశం మరోసారి తెరపైకి వచ్చిందనీ,వీరి స్థితిగతులపై అధ్యయనానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కె.జి.బాలకృష్ణన్ సారథ్యంలో కొత్త కమిటీ కేంద్రం ఏర్పాటు చేయటమే ఇందుకు కారణం అనీదేశంలో తరతరాల సామాజిక అవలక్షణం అంటరానితనం కారణంగా ఎస్సీలను బాధితులైన వర్గాలుగా భావించి రాజ్యాంగం వారికి రిజర్వేషన్లను కల్పించిందనీ.1950లో కేవలం హిందువుల్లోని ఎస్సీలకు మాత్రమే ఈ రిజర్వేషన్లు కల్పించి మోసం చేశారని తర్వాత 1956లో సిక్కు మతంలోని దళితుల్నీ, 1990లో బౌద్ధ దళితుల్ని ఇందులో బలవంతంగా చేర్చారనీ కేంద్ర ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేశారనీ. 2004లో మత, భాష పరమైన మైనార్టీలకు జాతీయ కమిషన్ ఏర్పాటు చేశారని, దీన్నే రంగనాథ్ మిశ్ర కమిషన్ అంటారనీ . ఈ కమిషన్ ఎస్సీ హెూదాకు, మతానికి లంకె అవసరం లేదని సిఫార్సు చేసిందన్నారు.రెండోది జస్టిస్ రాజేందర్ సచార్ కమిషన్ దేశంలో ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్యాసంబంధ పరిస్థితులపై 2005లో ఈ కమిటీ ఏర్పాటైందనీ. మత మార్పిడి తర్వాత కూడా దళిత ముస్లిం, దళిత క్రైస్తవుల పరిస్థితుల్లో మార్పు రాలేదని ఏడుగురు సభ్యుల సచార్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు.క్షేత్రస్థాయిలో పరిస్థితిని బేరీజు వేయటానికి అవసరమైన గణాంకాలు లేవనే కారణంతో ఈ కమిషన్ సిఫార్సులను ఆమోదించలేదనీ అన్నారు,తర్వాతికాలంలో సామాజిక శాస్త్రవేత్త సతీశ్ దేశ్‌పాండే సారథ్యంలోని ఓ కమిటీ 2008లో ఓ నివేదిక ఇచ్చిందనీ దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకూ ఎస్సీ హెూదా విస్తరించాలంటూ సిఫార్సు చేసిందనీ గుర్తు చేశారు. జాతీయ మైనార్టీ కమిషన్ కూడా ఇలాంటి ప్రతిపాదనలే చేసిందనీ అన్నారు,అయినా కానీ సరైన గణాంకాలు లేనందున వీటన్నింటనీ పరిగణనలోకి తీసుకోలేదు కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల ఘనంకణ తో పాటు యస్. సి, యస్. టి %ు% బి. సి మరియు ఓ.బి.సి. క్రిస్టియన్లు అన్నీ కులాల నుండి ఘనంకణ చెపట్టాలని త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ చేపట్టి రాష్ట్ర పతికి, దేశప్రధాన మంత్రి కీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కీ, జస్టిస్ కే. జి. బాలకిషన్ కమిషన్ కు ఎక్కడికి అక్కడ రాష్ట్రము లోని అన్నీ జిల్లాల నుండి నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో అందించలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ సలహాదారులు రెవ. మిట్టగడుపుల హెూజర్య, పాస్టర్ రాజా బాబు,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొల్లు జాన్ పాల్, కోశాధికారి పాస్టర్ ఆర్. స్పర్జన్ రాజు, కన్వీనర్ పాస్టర్ వి. పిలిఫ్,నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సమూయేలు,సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్,యం. రూబెన్, ఏర్పుల క్రిస్టోఫర్,రెవ. డా.పంది మార్క్,పాస్టర్ బానోత్ సుధాకర్,పాస్టర్ మిద్దె హెబ్రోన్ రాజు,కొమ్ము హెూసన్నా, మోసే, దానియేలు,బోయాజ్,పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా చిత్రపటానికి నివాళులు అర్పించిన

మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 27:షేక్ షాకీర్ :మిర్యాలగూడ::నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణము రెడ్డి కాలనీ బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయము నందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి ముఖ్యనేతలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమములో మాజీ ఏఎంసీ ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్ లు ధనావత్ చిట్టిబాబు నాయక్, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, ఉదాయమ నాయకులు ఆన్నబీమోజు నాగార్జున చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, కౌన్సిలర్లు కుర్రా చైతన్య, రమావత్ కమిలి భీమ్లు నాయక్, తలకొల సుజాత, సాధినేని స్రవంతి శ్రీనివాస రావు, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, బల్లెం దేవకమ్మ అయోధ్య , మాలోతు రాణి శ్రీను నాయక్, నల్లమోతు సాంబశివ రావు, తలకొల శ్రీధర్ రెడ్డి, వింజం శ్రీధర్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్, చౌటుప్పల్ రూరల్, నారాయణపూర్ మండలాల సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం ఈరోజు అనగా 27- 09-2024 రోజున ఉదయం 8 గంటలకు లక్కారంలోని బేతి సుభాష్ రెడ్డి ఫామ్ హౌస్ లో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 32 కోట్ల ఓట్లు పొందినదని, కావున ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి అందరిని బిజెపిలో సభ్యులుగా చేర్చాలని, తెలంగాణలో రాజకీయ మైదానం ఖాళీ కనిపిస్తున్నదని, ఈ ప్రభుత్వం సమీక్షలతోనే సరిపుచ్చుతున్నది తప్ప, సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైనదని, ఇప్పటివరకు పూర్తిగా రుణమాఫీ కాలేదని, వరి కోతలు ప్రారంభం కావస్తున్న రైతులకు రైతుబంధు వేయలేదని, తెలంగాణ ముఖ్యమంత్రి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని, భారతీయ జనతా పార్టీ నీతి నిజాయితీ గల పార్టీ అని, క్రమశిక్షణ గల కార్యకర్తలు ఉన్న పార్టీ అని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి అధికారం చేపడుతుందని, అక్టోబర్ 5 తారీకు వరకు మునుగోడు నియోజకవర్గం అత్యధిక సభ్యత్వం చేసిన నియోజకవర్గం గా ఉండాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. ఈ సమావేశంలో బేతి సుభాష్ రెడ్డి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, తుళ్ళ వీరేందర్ గౌడ్ నల్లగొండ జిల్లా సభ్యత్వ ప్రముఖ్, వివిధ మండలాల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, సుర్వి రాజు గౌడ్, రమణగొని శంకర్, బచ్చనగొని దేవేందర్ యాదవ్, పోలోజు శ్రీధర్ బాబు, భక్తుల జంగయ్య గౌడ్, సభ్యత్వ ప్రముఖులు ఆల చిరంజీవి, భాస్కర నరసింహ, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాయతి రమేష్ గౌడ్, కైరంకొండ అశోక్, కంది లక్ష్మారెడ్డి, కట్ట కృష్ణ, జగత్, ఆతుకూరి రాములు, ఫకీరు శ్రీనివాసరెడ్డి, ఉప్పు ఆంజనేయులు, కడారి ఐలయ్య, పర్ణ శ్రీనివాసరెడ్డి, కంచర్ల వెంకటరెడ్డి, వంగాల రమాకాంత్, వరగంటి భానుప్రకాష్, బడుగు ధనుంజయ, బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి, పాలెం అశోక్, కానుగు శేఖర్, కానుగు కొండల్, గుండబోయిన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘ భవనానికి శంకుస్థాపన చేసిన చిలుకూరి ప్రభాకర్ రెడ్డి

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం గుండ్ల బావి గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డి భావి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో 10 లక్షల హెచ్ఎండిఏ నిధులతో గౌడ సంఘ భవనానికి శంకుస్థాపన చేసిన మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ చౌటుప్పల్ మండల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్,గుండ్లబావి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం వెంకటేశము, గుండ్లబావి గౌడ సంఘం అధ్యక్షులు బాలాగోని ఆంజనేయులు గౌడ్,నందగిరి పరమేష్, మాధగోని రామస్వామి,పల్లె జంగయ్య, పల్లె శేఖర్, నందగిరి నరసింహ,నందగిరి మల్లయ్య, గౌడ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...గౌడ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ.. రెడ్డి బావి గౌడ సంఘం భవనానికి 10 లక్షల రూపాయలు కేటాయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మేము అడగగానే మా సంఘానికి 10 లక్షల కేటాయించినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు అలాగే దీనికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మా సంఘం తరపున అందరికీ కృతజ్ఞతలు అని తెలియజేశారు.

# సూర్యాపేటలో హైడ్రాను నిలిపివేయాలి

**సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయం వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా**




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అధికారులు సద్దలచెరువు (మినీ ట్యాంక్ బండ్) 30, 42, 43 వార్డుల్లో అధికారులు సర్వే నిర్వహిస్తుండటంతో సర్వేను నిలిపివేయాని కోరుతూ అఖిలపక్షం నాయకులు 42 వార్డ్ కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ నాగార్జున, 30 వార్డ్ కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి మల్సూర్, 43 వ వార్డు మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీ రమేష్ ల ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆయా వార్డుల ప్రజలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కష్టపడి మా ఇల్లను నిర్మించుకున్నామని ఇళ్లను తొలగించే యోచనను విరమించుకోవాలని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం సర్వేను నిలిపివేసి ఇళ్లను తొలగించే యోచను విరమించుకోవాలని కోరుతూ కలెక్టర్ తేజస్ నందలాల్ కు పవార్ వినతి పత్రం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా పట్టా భూములతో స్థలాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకుని మున్సిపాలిటీ అనుమతి తీసుకోని ఇండ్లను నిర్మించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రతి ఇంటికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు స్థిరనివాసం ఉంటున్న ప్రజలమంతా భయాందోళన గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ నివాసం ఉంటున్న వాళ్ళమని రోజువారి కూలి పని చేసుకుంటూ ప్రైవేట్ వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నామని వాపోయారు. గత కొన్ని ఏండ్ల కింద ప్రభుత్వం దివంగత సూర్యాపేట మాజీ శాసనసభ్యులు పరంధాములు హయాంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లని ఇచ్చిందని, ఆ ఇండ్లను కూలిస్తే మా బతుకులు ఆగమైతాయని ప్రభుత్వం పునరాలోచన చేసి సర్వే పేరుతో కూలగొట్టే యోచనను విరమించుకోవాలని కోరారు. వార్డులలో సుమారు రెండువేల కుటుంబాలు జీవిస్తున్నాయని అదేవిధంగా ప్రభుత్వం మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, పక్కా భవనాలు, హాస్టల్ కమ్యూనిటీ హాల్, నిర్మించారని ఇవన్నీ పరిగణలో తీసుకోవాలని సూచించారు. గత 20 సంవత్సరాల క్రితం సద్దల చెరువు చుట్టూ కట్టనిర్మానం చేసి మినీ ట్యాంక్బండ్ గా ప్రభుత్వం తీర్చిదిద్దిందని వార్డులలో గతంలో ఎన్ని వర్షాలు వరదలు వచ్చినప్పటికీ మా ఇల్లు ముంపునకు గురి కాలేదని ఎలాంటి ఆందోళనలో ఆరోపణలు మా నుంచి లేవని ప్రభుత్వం సర్వేను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గాలి సాయికుమార్, మీర్ అక్బర్, సట్టు శంకర్, చెంచల శేఖర్, పెద్ద ఎత్తున ఆయ వార్డుల ప్రజలు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ గుడి వద్ద మహా అన్నదానం



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని ముత్యాలమ్మ గుడి వద్ద వెలిసిన విజయ గణపతి అత్యంత వైభవంగా ఏకాదశ రాత్రులు ముగించుకొని నిమజ్జనం అయిన తర్వాత నేడు శుక్రవారం ముత్యాలమ్మ గుడి వద్ద మహా అన్నదానం జరిగింది. చర్ల మండల ప్రజలు భక్తులు అన్నదానంలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించి అన్నదానాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విజయగణపతి ఉత్సవ కమిటీ కమిటీ సభ్యులు నాగరాజు. టీ. వంశి. జి. దీపు. ఏం. శ్రీను. కె. ప్రసాద్. ఏ. సాయన్న. డి. నవీన్. వి. రాకేష్. ఎన్. సృజన్. ఎల్. వంశీ. కె. సాయి. డి. లవన్. జగదీష్, జె. బాలు,తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది కొండ లక్ష్మణ్ బాపూజీ

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



నిబద్దత కలిగిన రాజకీయవేత్తస్వాతంత్ర సమరయోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికిచౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలోమున్సిపల్ చైర్మన్ గౌరవ వెన్ రెడ్డి రాజు ఆయన చిత్రపటానికి పూలమాలవేసినివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, కొరగొని లింగస్వామి,ఆలే నాగరాజు, బొడిగె బాలకృష్ణ, తాడూరి పరమేష్, కామిశెట్టి భాస్కర్, నాయకులు ఉష్కాగుల, రమేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి లో పార్టీ ని బలోపేతం చేసినప్పుడే స్థానిక సంస్థల్లో గెలుస్తాం

**కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి భైరంపల్లి, పర్వతాపూర్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**ప్రజా గొంతుక /షాద్ నగర్**



కొందుర్గు మండలం భైరంపల్లి, పర్వతాపూర్ గ్రామాల్లో బిజెపి మండల సభ్యత్వ ప్రముఖ్ చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూప్రపంచం లోనే అత్యధిక సభ్యత్వాలు కల్గిన పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. గత పది సంవత్సరాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రపంచ దేశాల్లోకెల్లా మన దేశాన్ని అగ్రగామిగా నిలిపారని అన్నారు. అన్ని వర్గాల అభివృద్దె లక్ష్యంగా మోదీ, పరిపాలన చేస్తున్నారు కాబట్టే ప్రజలు భాజపా సభ్యత్వం తీసుకోడానికి ముందుకొస్తున్నారని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో రెండు వందలకు తగ్గకుండా సభ్యత్వం చేసి పార్టీ ని పటిష్టం చేయాలని కోరారు. బూత్ స్థాయి లో పార్టీ ని బలోపేతం చేసినప్పుడే స్థానిక సంస్థల్లో విజయం సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు బల్వంత్ రెడ్డి, చేగు సుధాకర్, బోయ అశోక్, బూత్ అధ్యక్షులు గడ్డమీది రవి, మరాఠి సురేష్, చిన్నయ్య, గోపాల్, పోచయ్య, బాలరాజ్, రామయ్య, గోపాల్ రెడ్డి, వడ్ల రవి, సుధాకర్ రెడ్డి, మంగన్నగారి వెంకట్ రెడ్డి, వడ్ల శంకరయ్య చంద్రకళ, చెన్నమ్మ జంగయ్య, ఆనందం మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకుకూరలు సమృద్ధిగా తినండి

**ప్రజా గొంతుక /కేసముద్రం/ సెప్టెంబర్/ 27**



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కేసముద్రం స్టేషన్లో పెనుగొండ సెక్టార్ ఈరోజు పోషణ మాసంలో భాగంగా శ్రీమంతాలు అన్న ప్రసన్న అక్షరాభ్యాసాలు పలు కార్యక్రమాలు నిర్వహించారు దానిలో భాగంగా ముఖ్యఅతిథి ఎమ్మార్వో గారు మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది బాలామృతం గుడ్లు ఆకుకూరలు రకరకాల వంటలు చేస్తూ పిల్లలకు అందించే సంస్థ ఐసిడిఎస్ ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటుంది ఈ కార్యక్రమంలో ఎండిఓ ఉదయశ్రీ సూపర్వైజర్ విజయఅంగన్వాడీ టీచర్స్ రమాదేవి రాజమణి పుష్పలీల రామ జ్యోతి లలిత ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడకను

నిర్వహించిన కొత్తగూడెం ఏరియా సింగరేణి యామాన్యం

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )సెప్టెంబర్ 27 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయము నందు స్వర్గీయులు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడకను2024 సెప్టెంబర్ 27 శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడని అలాగే స్వాతంత్ర ఉద్యమాలలో నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారని, తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృణపాయంగా వదిలేసి నిబద్ధత కలిగిన రాజకీయవేత్త, రాష్ట్ర చేనేత సహకారం రంగానికి కూడా చేశారని తెలియజేశారు.96 సంవత్సరాల వయసులో కూడా చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ లో తెలంగాణ కోసం దీక్ష చేశారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం కొరకు వారు అహర్నిశలు కృషి చేశారని అనేక సమ్మెలలో కూడా పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా, కే. రాములు, ఐఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎండి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఏ ఉపేంద్ర బాబు, ఎజిఎం(ఫైనాన్స్) కే హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం వెంకటేశ్వరరావు, ఎన్విరాన్మెంట్ ఎస్.ఓ.ఎం టి.సత్యనారాయణ, డివై. పిఎం ఎం. శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం. మురళి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు కే.సౌజన్య, సిహెచ్ సాగర్ మరియు జిఎం కార్యాలయంలోని ఇతర ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## పి ఆర్ సి ని ప్రకటించి వెంటనే అమలు చేయాలి: తపస్

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 27:**



తపస్ చిన్న శంకరంపేట మండల శాఖ ఆధ్వర్యంలో మిర్జాపల్లి, సూరారం, ధర్పల్లి, చందంపేట, రుద్రారం పాఠశాలల్లో తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డి ఎ లను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్ సి ని ప్రకటించి అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో ముఖ్యమైనది సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జూలై నెలలో బదిలీ అయిన మరియు ప్రమోషన్ పొందిన టీచర్ల గత నెల జీతాలు సెప్టెంబర్ 26వ తేదీ వచ్చిన ఇప్పటివరకు వారి ఖాతాల్లో జమ చెయ్యలేదని వెంటనే వేతనాలు చెల్లించి వేతన జీవుల బాధలు తీర్చాలని, ఆదర్శ పాఠశాల టీచర్ లకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ టీచర్ లు %డ నూాూ% ఉద్యోగులకు మరియు సిబ్బంది కి కనీస వేతనం అమలు చేయాలని, జిపిఫ్ బిల్లులు మరియు మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమం తపస్ మెదక్ జిల్లా బాధ్యులు వై.మాధవి, రఘుషా, అల్లం ఆంజనేయులు , మండల బాధ్యులు మహేష్ శ్రీహరి, ఉపాధ్యాయులు సిమీయొద్దీన్ , సత్యనారాయణ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా నోముల యాదగిరి బాధ్యతల స్వీకరణ...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..




గుర్రంపోడు మండల విద్యాధికారిగా కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోముల యాదగిరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎంఈఓ యాదగిరి మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే తన లక్ష్యమన్నారు మండల విద్యాధికారి యాదగిరిని పి ఆర్ టి యు సంఘ నాయకులు ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎండి గౌస్ మొయినుద్దీన్ మధుసూదన్ రెడ్డి పాశం శ్రీనివాస్ రెడ్డి శ్రవణ్ కుమార్ రమేష్ భద్రారెడ్డి తదితరులు ఉన్నారు

## రైతుల ఖాళీ సంచులకు కరిద్దార్లు“రూ 50 చెల్లించాలి”

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో రైతుల ఖాళీ సంచులకు 50 రూపాయల చొప్పున కరిదార్లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కార్యదర్శి నిర్మల కు వినతి సమర్పించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

**వరంగల్, సెప్టెంబర్ 27 (ప్రజా గొంతుక):**



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో రైతుల ఖాళీ సంచులకు 50 రూపాయల చొప్పున రైతులకు చెల్లించే విధంగా మార్కెట్ బైలాను అమలు చేయాలని కార్యదర్శి నిర్మల కు తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ తరఫున మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతుల పత్తి, మిర్చి కాళీ గన్ని సంచులకు 50 రూపాయల చొప్పున వ్యాపారస్తులు చెల్లించాలని రైతులు బస్తాకో కంటికి 80 రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు కానీ, వ్యాపారస్తులు (ఖరీదార్లు) నుండి రైతులకు బస్తకోకంటికి 30 రూపాయలు మాత్రమే చెల్లించడం జరుగుతుంది. ఈ విధంగా చెల్లిస్తున్న రూపాయలు మార్కెట్ బైల అనుసారంగా రెండు సంవత్సరాల కు ఒకసారి ఇట్టి బస్తాలకు రేట్లు పెంచవలసిన అవసరం ఉంటుంది. రెండు సంవత్సరాలు కావస్తుంది కాబట్టి మార్కెట్ కార్యదర్శి చొరవ చూపి కాళీ బస్తకో కంటికి ఇప్పుడు. చెల్లిస్తున్న 30 రూపాయలు మరియు మరో20 రూపాయలు పెంచి మొత్తంగా 50 రూపాయ లు రైతుల ఖాళీ బస్తకోకంటికి వ్యాపారులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కార్యదర్శి ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఓదేల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఊరటి అంశాలు రెడ్డి, జిల్లా కోశాధికారి సిరుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఐటీ సోదాలు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఐటీ సోదాలు సంచలనంగా మారాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 16 బృందాలు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు విశ్వసనీయ సమాచారం. అది కూడా ఓ మంత్రి ఇంట్లో జరగడం చర్చాంసనీయంగా మారింది. వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ సోదాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచి పొంగులేటి నివాసం, ఆయన వ్యాపార సంస్థల కార్యాలయాల్లో ఈడీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. ఆయన అనుచరులకు సంబంధించిన నివాసాలు, ఆఫీసుల్లోనూ తనిఖీలు జరుగుతున్నాయి. కస్టమ్స్ డ్యూటీ ఎగవేత కేసులో నేపథ్యంతోనే ఈ సోదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.ఢిల్లీ నుంచి వచ్చిన 16 బృందాలు.ఏకకాలంలో 16 చోట్ల తనిఖీలు చేపట్టాయి. ఈ రైడ్కు సంబంధించి అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ దాడులతో కంగుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన బంధువులకు సిబ్బందికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనయుని వాచ్ ల వ్యవహారంతో గతంలోనే చెన్నై కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేసుకున్న విషయం విదితమే. పన్ను ఎగవేత, అధిక ఆదాయం కలిగి ఉన్నాడని నేపథ్యంలోనే ఈడి దాడులకు పాల్పడుతున్నట్లు సమాచారం.

## నందికొండ మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలియి సిఐటియు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :సెప్టెంబర్ 27: షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండ మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేసి అనంతరం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె బషీర్,దొంతాల నాగార్జున, ఆనంద్ పాల్, గోవింద్, రోశయ్య, ఇమ్మానుయేల్, ఎస్.కె తాహెర్, శివ, భాస్కర్, చిన్ని, లక్ష్మణ్, వెంకటమ్మ, కవిత, మనీ, రాణి, అనురాధ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు

## యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో యువజనో త్సవాలు

**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**




యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా యువజనోత్సవాలు 2024 భువనగిరి పట్టణము నందు భువనగిరి ఖిల్లా దగ్గర నేడు వైభవంగా జరిగాయి. పర్యాటక శాఖ మరియు యువజన సర్వీసుల శాఖ వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువజనులు వివిధ సాంస్కృతిక పోటీలలో పాల్గొన్నారు. ఇందులో జానపద నృత్యం విభాగం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిబ్లక్ పల్లి విద్యార్థులు మూడవ స్థానం సాదించారు. దీనికి గాను శాఖ అధికారి ధనంజయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఉపాధ్యాయులు, ఎ పి సి సి చైర్మన్, గ్రామస్తులు, తల్లిదండ్రులు విద్యార్థుల ను అభి అందించారు.

## ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవం

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా శుక్రవారం రోజు మధ్యాహ్నం తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యొక్క సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఉద్యమకారులు ఈ యొక్క ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలకు ఆదిక సంఖ్యలో ఉద్యమ కారులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంత వేసిన ఉద్యమకారుల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం డి ఖలీల్ కార్యదర్శి చీమకండ్ల శ్రీనివాస్ గూడూరు చంద్రశేఖర్ రెడ్డి పందుల వెంకటేశం కోయిగూర బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆహా బెల్ట్ షాప్ దందా జోరు..!

**గ్రామంలో జోరుగా బెల్ట్ షాపు దందా తెల్లవారి నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ విచ్చలవిడిగా దందా కొనసాగుతున్న పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు నెలవారీగా మామూల మత్తులో అధికారులు? ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**




గ్రామాల్లో పట్టణాలలో గల్లీకో బెల్ట్ షాపులు ఉదయం 4 గంటల నుండి మొదలై రాత్రి ఒంటిగంట వరకు కొనసాగుతున్న మద్యం అమ్మకాలు ప్రభుత్వ అనుమతితో నడిచే వైన్ షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు కొనసాగుతాయి. కానీ బెల్ట్ షాపులకు మాత్రం జెండా పండుగ గాంధీ జయంతి పండుగలు అనే తేడా లేకుండా 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతుండడం గమనార్థం పట్టణ ప్రాంతంలో రాత్రి వైన్స్ లు మూసివేయడం 10 గంటలకు మూసివేయగా బెల్ట్ షాపుల్లో మాత్రం ఏ మధ్య రాత్రి అయినా తలుపు తట్టిన క్షణం ఏటీఎం లాగా కావలసిన మద్యం లభిస్తుంది. పేరుకే కిరాణం అమ్మేది మద్యం. పట్టణ కేంద్రంలోను గ్రామాల్లోనూ కొంతమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు వైన్ షాప్ లో యజమానులు సిండికేట్ గా ఏర్పడి కొన్ని కొన్ని ఊర్లకు ఒక షాపు అదేవిధంగా నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్న కానీ ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామాల్లో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతుంది. సంసారంలో మద్యం చిచ్చు. విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం కారణంగా పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుందని గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కనుసన్నల్లోనే బెల్ట్ షాపులు ? మండలాల వ్యాప్తంగా ప్రతి నెల బెల్ట్ షాపుల ద్వారా లక్షల్లో మద్యం విక్రయాలు పోతున్నాయి. వైన్ షాప్ యజమానులు ఎక్సైజ్ పోలీస్ అధికారులు అండదండలతో మండలాల్లో గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు నిర్వహిస్తూ వైన్ షాప్ లో తలపించే విధంగా చేస్తున్నా కానీ అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. అధిక ధరలకు విక్రయాలు పట్టణాలు మండల కేంద్రాల్లో ఉన్న మద్యం షాపుల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయాలు జరుగుతుండగా బెల్టు షాపుల నిర్వాహకులు మాత్రం అధిక ధరలకు విక్రయించి మందు బాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రై డే నిర్వహించిన గాని గ్రామాల్లో జోరుగా విక్రయాలు కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారుల దృష్టికి రావడం లేదా వచ్చినా చర్యలు తీసుకోవడం లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు తొలగించాలంటూ పలువురు మహిళలు బహిరంగంగానే నిరసన వ్యక్తం చేస్తున్నా కానీ నిమ్మకునట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలు పని చేసి వచ్చి పట్టణానికి వెళ్లి మద్యం తాగడం ఎందుకు అని గతంలో ఉండేవారు. కానీ గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉండడం వలన కూలి పని తో వచ్చిన డబ్బులో సగం డబ్బు మద్యానికి బానిసై ఖర్చు చేస్తున్నారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీఐ

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి, తరిగొప్పుల**




మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నర్మెట నూతన సి.ఐ యం. అబ్బయ్య సందర్శించారు. ఈ సందర్భంగా నూతన నర్మెట సీ.ఐ గా బాధ్యతలు చేపట్టిన అబ్బయ్య కు తరిగొప్పుల ఎస్సై శ్వేత పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, సీసీ కెమెరాలను సీ.ఐ పరిశీలించారు. విధి నిర్వహణలో తీసుకునే జాగ్రత్తలు గురించి పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి వివరాలు స్థానిక ఎస్సై శ్వేతను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లో నమోదవుతున్న కేసుల వివరాల గురించి సీ.ఐ అడిగి తెలుసుకున్నారు. రోడ్డు కల్వర్టు ల పై కొందరు మద్యం సేవించి, ఖాళీ సీసాలు రోడ్డు పక్కన ఉన్న పొలాలలో వేస్తున్నారని దానివల్ల వ్యవసాయం చేసే రైతులకి పశు వులకు సీసాం వక్కలు గుచ్చుకొని గాయాలవుతున్నాయని అలాంటి వారిని గుర్తించి నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామణి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బంది

**జీడి మల్లేష్ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**




జమ్మికుంట పట్టణంలోని సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గం పూర్తిగా వైఫల్యం చెందింది అని బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ లు తీవ్రంగా ఆరోపించారు. జమ్మికుంట పట్టణంలోని 26 వ వార్డులో బిజెపి శ్రేణులు పర్యటించి అక్కడున్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వర్షం పడితే చాలు కాలనీలోని అనేక ఇందులో వర్షపు నీరు చేరి ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వార్డులోని కల్లూరి సదానందం అనే వ్యక్తి ఇల్లు వర్షం నీటితో కూలిపోయే ప్రమాదం ఏర్పడిందని, కానీ మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ఇంత పెద్ద సమస్యను చూసి చూడనట్టు వివరించడం దుర్మార్గమని బిజెపి నాయకులు మండిపడ్డారు. వార్డు ప్రజలకు మద్దతుగా బిజెపి నాయకులు ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పల్లపు రవి, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, తూడి రవిచంద్ర రెడ్డి, మోడెం రాజు, బూరుగుపల్లి రామ్, ఉడుగుల మహేందర్, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, కన్నెబోయిన బద్రి, మురికి మహేష్, కేశ స్వరూప, దిండిగాల రాజశేఖర్, వడ్లపల్లి శ్రీనివాస్, గంద్ర సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆవాస విద్యాలయానికి సౌండ్ సిస్టం బహూకరించిన పూర్వ విద్యార్థులు

**2008-09 బ్యాచ్ ఎస్ఎస్సీ స్టూడెంట్స్‌ను అభినందించిన ఉపాధ్యాయులు**
**రూ.50 వేలు విలువ చేసే ఆడియో సిస్టంను అందించిన పూర్వ విద్యార్థులు**
**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**



తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు ఉడతాభక్తిగా సాయం చేశారు. వివరాల్లోకెళితే.. జమ్మికుంట పట్టణ పరిధిలోని కేశవపురంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయానికి శుక్రవారం ఆ స్కూల్లో చదువుకున్న 2008-09 ఎస్ఎస్సీ బ్యాచ్ స్టూడెంట్స్ సౌండ్ సిస్టం బహూకరించారు. పాఠశాలలో పలు కార్యక్రమాల నిర్వహణకు ఆడియో సౌండ్ సిస్టం లేక కొంత ఇబ్బంది కలుగుతున్నదన్న విషయాన్ని ఉపాధ్యాయులు తెలపగా, విద్యార్థులు ముందుకొచ్చి అందజేశారు. రూ.50 వేలు విలువ చేసే సౌండ్ సిస్టంను స్కూల్‌కు అందించడటం పట్ల ఆవాస విద్యాలయం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు. తమ ఉన్నతికి తోడుపడిన పాఠశాలకు తిరిగి తమ వంతు సాయం చేయడం సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా ఆవాస పూర్వ విద్యార్థులు వెల్లడించారు. కార్యక్రమంలోప్రధాన ఆచార్యులు సుధాకర్ రావు పోల్సాని, పూర్వ ప్రధాన చార్యులు టి. రాజమౌళి, ఉపాధ్యాయులు సర్వోత్తమ్ రెడ్డి, శ్రీకాంత్,ఆవాస పూర్వ విద్యార్థులు శివనాథుని తరుణ్, ఉప్పుల మహిపాల్ రెడ్డి, నాగమల్ల రాజేష్, లోనే ప్రశాంత్, వలబోజు రమణాచారి, ముల్లుపోజు కమలాకర్, కందాల సాయికుమార్, గాజుల సాగర్, బండి రంజిత్ కుమార్, సాకర్ మాన్ వెంకటేష్, అంబీరు శ్రీకాంత్, పెద్ది తిరుపతిరెడ్డి, కాశిరెడ్డి రాజు, డబ్బేట రాకేష్, అశ్వతి సంతోష్, ముసుకు శ్రీనివాస్, పొన్నాల నరేష్, సింగ కృష్ణమోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాల మాదిగలకు సమాన న్యాయం చేసే వ్యక్తి "ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు"

**వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్నే బాబురావు వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌నరకుడు వెంకటయ్య వరంగల్, సెప్టెంబర్ 27 (ప్రజాగొంతుక):**



ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హైదరాబాద్ లోని మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడిన మాటలను వక్రీకరించి మాట్లాడడం సిగ్గుచేటని మాదిగ కులం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదని మాల కులస్తులు మాత్రమే వేశారని అన్నట్లు వక్రీకరించి ఎమ్మెల్యే నాగరాజు ని రాజీనామా చెయ్యాలి అనడం పద్ధతి కాదన్నారు. మాల కులస్తులు 6000 మంది ఉంటే 60000వేళా మంది మాదిగలు ఉంటే గతంలో మంద కృష్ణ మాదిగ మధిర మరియు వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ఎందుకు గెలువలేదని హెద్దేవా చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకుల దృష్టిలో ఎమ్మెల్యే నాగరాజు కేవలం మాల కులస్తుల కోసం మాత్రమే పనిచేస్తున్నట్లు మాలలకే ఏజెంట్ అన్నట్లు మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. సబ్బండ కులాల కోసం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తి కేఆర్ నాగరాజు అని తెలిపారు. ఎక్కడ సందు దొరుకుతుందో అన్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇకనుండి అయిన ఎమ్మార్పీఎస్ నాయకులు బీజేపీ మాయలో ఉండి పనిచేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్నే బాబూరావు అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ నరకుడు వెంకటయ్య మాట్లాలాడుతూ.. మాల మాదిగ కులాలకు సమ న్యాయం చేసే వ్యక్తి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో ఎక్కువ మందికి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో దళితులకు అందులోను మాదిగలకు లబ్ది కలిగించే విదంగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా ఉంటున్న కులాలు మాదిగ ఉప కులాలు మాల ఉప కులాలని తెలిపారు. దళిత కులాలు ఎప్పటికి బీజేపీ పార్టీని ఆదరించవని ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ విషయాన్ని గమనించి బీజేపీ పార్టీకి దూరంగా ఉండాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెపాక సమ్మయ్య, ఐత ప్రవీణ్, చీటూరి రాజు, రవి, కౌన్సిలర్ రవీందర్, కొండేటి మధు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవం

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా శుక్రవారం రోజు మధ్యాహ్నం తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యొక్క సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఉద్యమకారులు ఈ యొక్క ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలకు ఆదిక సంఖ్యలో ఉద్యమ కారులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంత వేసిన ఉద్యమకారుల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం డి ఖలీల్ కార్యదర్శి చీమకండ్ల శ్రీనివాస్ గూడూరు చంద్రశేఖర్ రెడ్డి పందుల వెంకటేశం కోయిగూర బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని సంవత్సరాలు? ఈ కాంట్రాక్టు ఉద్యోగం

**24 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా కాంట్రాక్టు ఉద్యోగమేనా?**



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) సెప్టెంబర్ 27 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లాలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఒకటి రామవరం, పాత కొత్తగూడెం, సఫాయి బస్తి , ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయం ఈ ప్రభుత్వంలో జరగకూడదని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వినతి పత్రం అందజేశారు. ఈ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు గత 24 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఏఎన్ఎం గా పనిచేస్తున్న మేము ఎటువంటి అభివృద్ధి నోచుకోలేని జీవితాన్ని జీవిస్తున్నాం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి పది సంవత్సరాలు మభ్యపెట్టి వెట్టి చాకిరి చేయించుకొని మోసం చేసింది. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనిచేసే ఉద్యోగులైన ఏఎన్ఎం లకు ఎటువంటి న్యాయం చేయలేదు, ప్రస్తుత కాంగ్రెస్ గవర్నమెంట్ లోనైనా మాకు న్యాయం జరుగుతుందని మా బాధలు గట్టెకుతాయని మా బాధలు అర్థం చేసుకొని రెగ్యులర్ చేస్తారని ఆశతో గెలిపించాము. అర్బన్ ప్రైమరీ సెంటర్ నందు పనిచేసే సిబ్బంది తక్కువ, 5 గురు చేయవలసిన పనిని ఒక ఏఎన్ఎంతో నెట్టుకొస్తున్నారు మంత్లీ టార్గెట్, ఇయర్లీ టార్గెట్ ,అని ప్రతి ప్రోగ్రాం ఆఫీసర్ తో పని ఒత్తిడి లోనవుతున్నాం, ఫీల్డ్ నందు ఆన్లైన్ వర్క్ ఒత్తిడి ఎక్కువ అవుతుంది. మీరు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి రెగ్యులైజేషన్ కొరకు సీఎం తో చర్చించడం అసెంబ్లీ నందు మీరు పూర్తిస్థాయిలో ప్రస్తావించి మా రెగ్యులేషన్ కొరకు పోరాటం చేయడం మేమంతా గమనిస్తున్నాం. అలాగే 11వ పిఆర్సి లో మా ఎన్ఎంల పట్ల అవకతవకల వల్ల మాకు రావాల్సిన 31 వేల జీతం రాకుండా ప్రస్తుతం మాకు 27,500 మాత్రమే వస్తున్నాయి మా ఆయన దయవుంచి పి ఆర్ సి సవరణ చేసి పి ఆర్ సి లో మాకు న్యాయం చేయవలసింది అని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కాంట్రాక్ట్ ఉద్యోగాలు స్థానిక ఎమ్మెల్యే సాంబశివరావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, బీ.తార, కే కవిత, జి జ్యోతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పరితపించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ**

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి**

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 27/09**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని బుచ్చిరెడ్డి కొనియాడారు.శుక్రవారం ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తొలి, మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్, మంత్రిగా వివిధ హోదాలలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమానికి పరితపించారని గుర్తు చేశారు. ఆయన జీవితం యువతకు ఆదర్శమని, ఆయన పోరాటాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, కాంగ్రెస్ నాయకులు చిందం రవి ,దుబాసి కృష్ణమూర్తి, ప్రపంచ రెడ్డి ,రాజేందర్,బాసని మార్కండేయ,భాసని రవి ,కట్టయ్య, వీరన్న చంద్రమౌళి,వల్ప దాసు రాము తదితరులు పాల్గొన్నారు

# సీడీఎస్సీవో పరిశీలనలో వెలుగులోకి షాకింగ్ నిజాలు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



భారత ఔషధ నియంత్రణ సంస్థ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్సీవో) పరిశీలనలో సంచలన విషయాలు వెలుగుచూశాయి. నాణ్యత పరీక్షలో ఏకంగా 53 ఔషధాలు విఫలమయ్యాయి. ఈ జాబితాలో పారాసిటమాల్‌తో పాటు కాల్షియం, విటమిన్ డీ3 సప్లిమెంట్లు, యాంటీ-డయాబెటిస్ మాత్రలు, హైబీపీ మందులు ఉన్నాయి. ఈ మేరకు నెలవారీ 'నాట్ ఆఫ్ స్టాండర్డ్ క్వాలిటీ (ఎన్ఎస్‌క్యూ) అలర్ట్ జాబితాలో ఈ ఔషధాల పేర్లను సీడీఎస్సీవో ప్రకటించింది. రాష్ట్ర ఔషధ అధికారులు నెలవారీగా యాదృచ్ఛికంగా సేకరించే నమూనాల నుంచి ఈ నాణ్యతా పరీక్షలు చేసినట్టు వివరించింది.క్వాలిటీ టెస్టులో విఫలమైన మరికొన్ని ఔషధాల జాబితాలో విటమిన్ సీ, డీ3 టాబ్లెట్స్ షెల్కాల్, విటమిన్ బీ కాంప్లెక్స్, విటమిన్ సీ సాఫ్ట్‌జెల్స్, యాంటీ యాసిడ్ పాన్-డీ, పారాసిటమాల్ ఐపీ 500 ఎంజీ, యాంటీ డయాబెటిక్ డ్రగ్ గ్లిమెపిరైడ్, హైబీపీ ఔషధం టెల్మిసార్టన్ ఉన్నాయి. ఈ ఔషధాలను హెటిరో డ్రగ్స్, ఆల్కెమ్ లేబొరేటరీస్, హిందుస్థాన్ యాంటీబయాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్), కర్ణాటక యాంటీబయాటిక్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, మెగ్ లైఫ్‌సైన్సెస్, ప్యూర్ అండ్ క్యూర్ హెల్త్‌కేర్‌తో పాటు మరి కొన్ని కంపెనీలు తయారుచేస్తున్నాయి.ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే ప్రభుత్వరంగ సంస్థ అయిన హిందుస్థాన్ యాంటీబయాటిక్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఉత్పత్తి చేసే మెట్రోనిడాజోల్ కూడా నాణ్యత పరీక్షల్లో విఫలమైన ఔషధాల జాబితాలో ఉంది. పొట్ట ఇన్ఫెక్షన్ల చికిత్సలో విస్తృతంగా దీనిని ఉపయోగిస్తుంటారు. ఆల్కెమ్ హెల్త్ సైన్స్ తయారు చేసే యాంటీబయాటిక్స్ 'క్లావమ్ 625', పాన్ డీ కూడా క్వాలిటీగా లేవని తేలింది.

# కుల నిర్మూలన అంశాలను పాఠ్యాంశంగా చేర్చాలి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధ సమాజ్ 152 వ ఆవిర్భావ దినం సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో టేకులపల్లి మండల కేంద్రంలో సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ సమాజం ఎంత అభివృద్ధిని సాధిస్తున్నప్పటికి సమాజంలో ఇప్పటికి కుల వివక్షత తీవ్రంగానే ఉన్నది. వేల సంవత్సరాల నుండి అస్పృశ్యత వ్యవస్థని కాపాడుకుంటూ బ్రాహ్మణీయ భావజాల వ్యవస్థ అంటరానితనంని పెంచి పోషిస్తున్నారు. మనుషుల మధ్య కులం పేరుతో తారతమ్యాలను సృష్టించి కొద్ది శాతం ఉన్న అగ్రకులాలు పెత్తనం చేస్తున్నాయి. వీటికి తోడుగా కేంద్రలో అధికారంలో ఉన్న బిజెపి వివక్షతను మరింతగా పెంచి పోషిస్తుంది. విద్యాలయాల్లో కుల, మత తత్వాలను పెంచి పోషించే విధంగా నూతన విద్యా విధానం పేరుతో విద్యార్థుల బుర్రల్లోకి వారి భావజాలను ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. విద్యాలయాల్లో కావాల్సింది అసమానతలతో కూడిన నూతన విద్యా విధానం కాదని ప్రజలందరూ సమానమే అని బోధించే సమానత్వపు శాస్త్రీయ విద్యా కావాలని అందుకు మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి.భరత్. నాయకులు.ఎం.చంటి.ఎం.సాయికుమార్.శ్రీజ. అనుష.కె.రాజేశ్వరి.ఎన్.పూజ.ఏ. ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# సికేఎం మరియు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లలో "ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం"

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఖిలా వరంగల్ ర్యాలీ లో పాల్గొన్న వైటిసి, ఎన్సిసి క్యాడెట్లు**

**వరంగల్, సెప్టెంబర్ 27 (ప్రజా గొంతుక):**




వరంగల్ లోని సీకేఎం ప్రభుత్వ కళాశాల మరియు ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో యువ టూరిజం క్లబ్, ఎన్సిసి, సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా వైటిసి, ఎన్సిసి క్యాడెట్లు ఖిలా వరంగల్ లో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కళాశాల సెమినార్ హాల్లో గ్రంథ పాలకులు ఎస్ అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ అధికారి డాక్టర్ పిఆర్ వంశీ మోహన్ మాట్లాడుతూ.. పర్యాటక రంగంలో టూరిస్ట్ గైడ్లు, ట్రావెల్ ఏజెన్సీ, హాస్పిటల్ మేనేజ్మెంట్ తదితర రంగాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకుల ద్వారా ఎంతో ఆదాయం సమకూరుతుందని తెలిపారు. వరంగల్ లో ఎన్నో చారిత్రక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని వాటి ప్రాధాన్యత గురించి పర్యాటకులకు వివరించాలని తెలిపారు. జిల్లా పర్యాటక శాఖ ద్వారా చారిత్రక పర్యాటక ప్రదేశాలపై అవగాహన కల్పించేందుకు రోడ్ షోలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రాధాన్యత గురించి విద్యార్థులు రిపోర్టులను రూపొందించి వివరించారు. అనంతరం సీకేఎం కళాశాల హెరిటేజ్ క్లబ్ పోస్టర్ ను ఆవిష్కరించారు. జీకే రాత పరీక్షలో గెలుపొందిన విద్యార్థులు లిఖిత, అఖిల, ప్రత్యూషలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ఎంతగానో ఆహ్లాద పరిచాయి. ఈ కార్యక్రమంలో బాటని విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ కేఎల్వి వరప్రసాదరావు, పర్యాటక దినోత్సవం కో-ఆర్డినేటర్ కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, కన్వీనర్ డాక్టర్ ఏ హరిబాబు, కో-కన్వీనర్లు టి రాజేష్, డాక్టర్ ఎం అంజయ్య, అధ్యాపకులు డాక్టర్ స్రవంతి, ప్రకాశం, జి ప్రేమ్ కుమార్, సూపరిండెంట్ జి శ్రీనివాస్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీసీరోడ్డును ప్రారంభించిన ఎమ్మేలే రాంమ్మోహన్ రెడ్డి

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):**



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ ప్రధాన చౌరస్తా పెద్ద గేటు నుండి బాబూ జగ్జీవన్ రామ్ చిన్న గేటు చౌరస్తా వరకు సీసీరోడ్డును పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీమిరెడ్డి,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్.ఆంజనేయులు, బ్లాక్అధ్యక్షులు భరత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ ఆనందం,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,సీనియర్ నాయకులు రవి నాయక్,వెంకటయ్య గౌడ్,శివరాం,రమేష్,బాల్రెడ్డి,విఠల్ నాయక్,శీను,మోత్కూర్ వెంకటేష్,జంగయ్య,గోవర్ధన్ రెడ్డి,ఎల్లయ్య,వినోద్,విష్ణు, అంజనేయులు,భరత్,భాను, మురళి,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయరాలు గా అరుణ.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 27:

మెదక్ జిల్లా.మండల కేంద్రమైన శివ్వంపేట హనుమాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అరుణకు జీఎంఆర్, వరలక్ష్మి ఫౌండేషన్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆచార్య దేవో భవ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును తూప్రాన్ టీజెఆర్జేసీ పాఠశాలలో ఇచ్చి సత్కరించారు. ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయులు అరుణను తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

# కాట్రపల్లిలో ఘనంగా సి ఎస్ ఐ సంస్థ 78

## సంవత్సరాల ఆవిర్భావ వేడుక




**ప్రజా గొంతుక ప్రతినిధి :**
**శాయంపేట 27/09**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామంలో సి యస్ ఐ సంస్థ స్థాపించి 78 సంవత్సరాల అయిన సందర్భంగా కాట్రపల్లి మిషిన్ సెంటర్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవరెండ్ సతీష్ బాబు మరియు రెవరెండ్ రిజుమాథ్యూ పాల్గొని సి ఎస్ ఐ జెండా ఆవిష్కరించారు మరియు సిఎస్ఐ కాట్రపల్లి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా శాయంపేట పి హెచ్ సి డాక్టర్ సాయి కృష్ణ డాక్టర్ విద్యా శ్రీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన పేషంట్లను పరీక్షించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లిబియా సామ్ ,సేవకులు ప్రకాశం, సిహెచ్ శామ్యూల్ ,మరియు ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ నగర్ రోడ్డు కు "మరమ్మత్తులు"




నిత్యం ప్రమాదాలకు గురవుతున్న రోడ్డు ను రెడీమిక్స్ తో మరమ్మతులు చేయించిన
ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటి కార్యవర్గం
హర్షం వ్యక్తం చేసిన వాహనదారులు మరియు ప్రజలు

వరంగల్, సెప్టెంబర్ 27 (ప్రజా గొంతుక):

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ముందు ఎన్టీఆర్ నగర్ కు వెళ్లే దారిలో సుధాకర్ హోటల్ క్రాస్ వద్ద రోడ్డు సరిగ్గా లేకపోవడంతో నిత్య ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో స్పందించిన ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శి అడుప మహేష్, శ్రీరామ్ రఘుపతి లు శుక్రవారం రెడీమిక్స్ వేయించి చదును చేశారు. దీంతో వాహనదారులతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కొప్పుల గ్రామ తపాలా శాఖ ఆకస్మిక తనిఖీ



తపాలా శాఖ అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
పరకాల ఉపవిభాగం సహాయ పర్యవేక్షకుడు అనంత రామ్ నాయక్

**ప్రజా గొంతుక ప్రతినిధి :**
**శాయంపేట 27/09**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలోతపాల శాఖ పథకాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఉపవిభాగం సహాయక పర్యవేక్షకుడు అనంత రామ్ నాయక్ అన్నారు శుక్రవారం మండలంలోని కొప్పుల గ్రామ తపాలా శాఖను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తపాల శాఖ పేద మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టిందన్నారు బ్యాంకుల కంటే తపాలా శాఖ అధిక సేవలను అందిస్తుందని వివరించారు రూ.550 తో పది లక్షలు రూ.750 తో 15 లక్షల జనరల్ ఇన్సూరెన్స్ స్కీములను అందుబాటులోకి తెచ్చిందన్నారు గ్రామీణ తపాలా జీవిత బీమా సుకన్య ఖాతా, సేవింగ్ ఖాతా, రికరింగ్ డిపాజిట్ ఖాతా, ఫిక్స్డ్ డిపాజట్ ఖాతాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్ సీర్స్ జగదీష్, సంతోష్,కొప్పుల బిపిఎం లింగంపల్లి కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఒక సంస్థలో పనిచేసే ప్రతి ఒక్కరికి

## ఈపీఎఫ్ కట్టాలి - . సునీల్




**ఉద్యోగులకు ఈపీఎఫ్ పై అవగాహన కార్యక్రమం..**

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) సెప్టెంబర్ 27/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,కొత్తగూడెం ఒక్క సంస్థలో నైనా పనిచేసే కార్మికుడు ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ లో తనవంతుగా ఈపీఎఫ్ లో భాగస్వామై ఉండాలని కే. సునీల్ రమేష్ ఈపీఎఫ్ ఎయిర్ ఫోర్స్ మెంట్ అధికారులు అన్నారు లక్ష్మీదేవి పల్లి త్రివేణి ప్రైమరీ స్కూల్లో ఈపీఎఫ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఏ సంస్థలో నైనా పనిచేస్తున్న కార్మికుడు ఈపీఎఫ్ లో తనవంతుగా 12 శాతం ఈపీఎఫ్ కట్టాలని మరో 12% సమస్త చెల్లిస్తుందని అలా 10 సంవత్సరాలు చెల్లిస్తే 60 సంవత్సరాల తర్వాత పెన్షన్ అమలవుతుందని ఇప్పుడు అమలు అవుతున్న పెన్షన్ వేయి రూపాయలు మాత్రమేనని రాబోయే రోజుల్లో 3000 నుండి ఆ పైనే ఉండవచ్చని అన్నారు సంస్థల చేస్తూ వేరే సంస్థలకు మారాల్సి వస్తే ఈపీఎఫ్ క్యాన్సిల్ చేసుకోకుండా మారిన సంస్థలు కూడా ఈపీఎఫ్ అకౌంట్ ఇచ్చినచో వారు ఏ అకౌంట్లోనే సమస్త మరియు ఉద్యోగి చెల్లించినచో ఈపీఎఫ్ అకౌంట్ మార్చుకోవాల్సిన పరిస్థితి రాదని అలా ఉండటంతో చేసే ఎంప్లాయ్ కి ఇటువంటి ఇబ్బంది ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని అన్నారు అలా ఈపీఎఫ్ అకౌంట్ 10 సంవత్సరాల పాటు నిరంతరంగా చెల్లించిన పెన్షన్ మరియు లోన్ సౌకర్యం కూడా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాసూరి శంకర్. కరుణాకర్ వివిధ సంస్థల నుండి వచ్చిన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చర్చి గాగిల్లాపూర్లో అభివృద్ధి పనులు ప్రారంభం



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్ రాజీవగాంధీ నగర్లో త్రాగునిటీ, రోడ్ల, ప్రభుత్వ కళాశాలలో షౌచాలయం (బాత్రూం ల )మరమత్తు , 15 లక్షల రూపాయలతో పనులు ప్రారంభిచిన, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి.గత కొన్ని సంవత్సరాల నుండి చర్చి గాగిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ బస్తీ వాసులు త్రాగునీరు, సక్రమంగా రోడ్లు, ప్రభుత్వ కళాశాలలో షౌచాలయం (బాత్రూంలు ) లేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని కాలాని వాసులు దుండిగల్ మైనారిటి సెల్ అధ్యక్షులు నయీమ్ పాషా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ హన్మంత్ రెడ్డితో స్థానిక కాలనీ వాసులు సమస్యలు తెలియజేయడంతో ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 15లక్షల రూపాయలతో నిధులు మంజూరు చేయించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రతి సందర్భంలో ప్రజల పక్షాన పనిచేస్తుందని తెలియజేసారు. చర్చి గాగిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ లో ప్రజలు ఎదురుకుంటున్న పలు సమస్యలు దుండిగల్ మైనారిటి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నయీమ్ చెప్పడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి-బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు యం.నవీన్ రెడ్డి, చర్చి గాగిల్లాపూర్ సీనియర్ నాయకులు వై. శ్రీకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, పద్మారావు, విజయ్, సంజీవరెడ్డి, మైనారిటీ నాయకులు. సమీర్ ఖాన్ , ప్రభాకర్, రాజీవగాంధీ నగర్ సీనియర్ నాయకులు సయ్యద్ అబ్దుల్ రహమాన్,అబ్దుల్ రాఫ్, మహమ్మద్ పాషా, సయ్యద్ ఊసపుద్దన్ , దుండిగల్ మహిళా జనరల్ సెక్రెటరీ ఇర్ఫాన్ సుల్తానా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్

## జెండా ఎగరడం కాయం



**బిఆర్ఎస్ మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి**

**ప్రజా గొంతుక ప్రతినిధి :**
**శాయంపేట 27/09**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశానుసారం క్షేత్రస్థాయిలో %దీ=హా% పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి వివిధ గ్రామాల్లో పర్యటించి కొద్ది నెలల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో అన్ని స్థానాలను గెలిపించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్క కార్యకర్త ఐక్యమత్యంతో కలిసికట్టుగా పని చేసి శాయంపేట మండలంలో బిఆర్ఎస్ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు మండలంలోని కొప్పుల జోగంపల్లి పెద్దకోడేపాక గోవిందాపూర్ గ్రామాల్లో పర్యటించారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లత- లక్మా రెడ్డి ,మాజీ ఎంపీటీసీలు స్వాతి -విష్ణువర్ధన్ రెడ్డి, విజయ -విజయ్, మేకల శ్రీను మాజీ సర్పంచ్ లు పోతు సుమలత -రమణ రెడ్డి ,అరికల్ల ప్రసాద్, శ్రీనివాస్, మాజీ మండల పార్టీల అధ్యక్షులు గుజ్జం రవీందర్ ముఖ్య నాయకులు సావుళ్ళ కిష్టయ్య,దాసి శ్రావణ్ కుమార్, గాదె రాజేందర్, కరుణ్ బాబు,వెంకటేశ్వర్లు, బుర్ర విజయ్, కోగిల తిరుపతి, అట్ల రమేష్, అట్ల తిరుపతి,రవి, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా ఉద్యమించాలి



**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

మాలలు అంత ఐక్యమతం తో ఉండి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జీ.చెన్నయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం నాడు అచ్చంపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దళితుల ను విభజించి పాలించే కుట్ర లో భాగమే సుప్రీం కోర్టు తీర్పు అని అన్నారు.సుప్రీం కోర్టు తీర్పు కు వ్యతిరేకంగా ఉద్యమం తో పాటు న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. కమీషన్ ఏర్పాటు చేసి కుల గణం చేయాలి.సిట్టింగ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ నీ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్లు బూర్గుల వేంకటేశ్వర్లు, గోపోస్ రమేష్, రాష్ట్ర మాలమహా నాడు కార్యదర్శి మద్దెల దివాకర్, కుంద మల్లికార్జున్, మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కల్ముల ఆంజనేయులు,స్వామీ, మౌలరం శ్రీనివాస్,త్రైలి బాలస్వామి,కిన్నెర పాండు,శ్రీధర్, వేద వ్యస్, శేఖర్, జీ అంజి,, అరుణ్, కృష్ణ,వెంకట్ నారయణ, రవి, చక్ర పనీ తదితరులు పాల్గొన్నారు.

# అధిక లోడు అతి వేగంతో నడిచే ఇసుక లారీలను నియంత్రించాలి

**ప్రజా గొంతుక న్యూస్ / మంథని/ సెప్టెంబర్ 27 వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**



మంథని నియోజకవర్గంలో ఇసుక క్వారీల నుండి విచ్చలవిడిగా ఇసుకను రవాణా చేసే లారీలను సంబంధిత అధికారులు నియంత్రించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారుమంథని మున్సిపాలిటీ పరిధిలో గంగాపురి వద్ద నిన్న జరిగిన ఇసుక లారీ బోల్తా పడిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక క్వారీల నుండి నడిచే లారీలు టిప్పర్లు అధిక బరువు అధిక వేగం డ్రైవర్లు మద్యం సేవించడం ద్వారానే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు ఇసుక క్వారీ కాంట్రాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా కనీస నిబంధనలను పాటించడం లేదని విమర్శించారు నిన్న జరిగిన ప్రమాద సమయంలో జనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంతంలో నడిచే ఇసుక లారీలు టిప్పర్ల రవాణాపై నిఘా పెట్టి ఇసుక పాలసీని పటిష్టంగా అమలు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబు రవి ఉన్నారు

# ఇనుముల కేసుల దర్యాప్తు ఆపండి

**ప్రజా గొంతుక న్యూస్ / మంథని/ సెప్టెంబర్ 27**



పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సత్యనారాయణ (సతీష్) పై నమోదు చేసిన నాలుగు కేసుల్లో దర్యాప్తు నిలిపివేయాలని హైకోర్టు ఆదేశించింది ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది తనపై కేసు నమోదు చేస్తున్నారని రక్షణ కల్పించాలని ఇనుముల సతీష్ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు మంథని మాజీ ఎమ్మెల్యే పై గతంలో తాను కోర్టును ఆశ్రయించిన విషయం దృష్టిలో పెట్టుకొని తనపై కేసులు పెట్టిస్తున్నారని మంథని రామగిరి పోలీస్ స్టేషన్ లో నమోదు చేసిన కేసుల్లో తనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు మాజీ ఎమ్మెల్యే ఆయన అనుచరులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని హైకోర్టుకు విన్నవించారు ఇందులో భాగంగా 10 రోజుల వ్యవధిలో నాలుగు కేసులు నమోదు చేశారని తెలిపాడు ఈ మేరకు రిట్ పిటిషన్ ను విచారించిన హైకోర్టు ఆ నాలుగు కేసుల దర్యాప్తు నింపివేయాలని పోలీసులు ఆదేశించింది తదుపరి ఉత్తర్వులు వెలువడి వరకు కురిసివ్ స్టెప్స్ తీసుకోరాదని స్పష్టం చేసింది

## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి:: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. స్వార్థం కోసం కాకుండా, ప్రజల కోసం పోరాటం చేసిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 27: స్వయ ప్రయోజనాల కోసం కాకుండా, ప్రజల కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి స్వాతంత్ర సమర యోధులు, తెలంగాణ తొలి తుది ఉద్యమకారులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవనం లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ దివాకర టి.ఎస్. జ్యోతి ప్రజలను చేసి, లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక చిన్న గ్రామంలో పుట్టిన ఆయన ప్రాథమిక విద్యను అదే గ్రామంలో కొనసాగించి, ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ చేరారని, ఆ సమయంలోనే స్వాతంత్రం కోసం నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారని వివరించారు. బ్రిటిష్ కాలంలో ఎన్ని శిక్షలు వేసినా భయపడకుండా పోరాటంలో ముందుకు సాగారని, విద్యార్థి దశలోనే అనేక కష్టాలు వచ్చినప్పటికీ పోరాట ప్రతిభను తగ్గించలేదని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. బీసీ కులాల వర్గీకరణ జరిగిన పక్షంలో బీసీ కులాల అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. గొప్ప నాయకులను ఆదర్శంగా తీసుకొని వారిని స్మరించు కుంటూ, వారి ఆశయాలతో ముందుకు కొనసాగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సిహెచ్. రవీందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, పద్మశాలి కుల సంఘం నాయకులు డిపి జనార్ధన్, గుర్రపు శ్రీధర్, చిందం రాజమల్లు, కందగట్ల సారయ్య, బీసీ కులాల సంఘ నాయకుడు ముంజాల బిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న రాష్ట్ర గిరిజన మోర్చా మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:సెప్టెంబర్ 27:షేక్ షాకీర్:హైదరాబాద్



జూబ్లీహిల్స్ అసెంబ్లీ, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఎర్రగడ్డ డివిజన్ ఓల్డ్ సుల్తాన్ నగర్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్ రావు సరిత కృష్ణ ఫౌండేషన్ సరిత ,బిజెపి జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎమ్మెల్యే కంటెస్టెడ్ లంకల దీపక్ రెడ్డి , రాష్ట్ర నాయకుడు రామకృష్ణ ,బానోత్ జ్యోతి నాయక్ , గంగరాజు, ముఖ్య నేతలు పాల్గొన్నారు

# బతుకమ్మ ఆట స్థలం చదును

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశానుసారం
డోజర్ తో స్థలం చదునుచేయించిన
ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్
వరంగల్, సెప్టెంబర్ 27 (ప్రజా గొంతుక):



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు శుక్రవారం 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ లు బతుకమ్మ ఆట స్థలాన్ని చదును చేయించేందుకు డోజర్ పంపించారు. ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ దగ్గరుండి బతుకమ్మ ఆట స్థలాన్ని చదును చేయించారు. మరికొద్ది రోజుల్లో బతకమ్మ పండగ ప్రారంభమవుతున్న నేపథ్యంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ ప్రధాన కార్యదర్శి పిట్ట నగేష్ నాయకులు కొమ్ము వినయ్, గోదాసి పూర్ణచందర్, యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్, కొమ్ము శ్రీకాంత్, బొజ్జ కిరణ్, ఎస్ కె అస్లాం, గుగులోతు మల్లేష్, అకిన సాయి తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

ఎస్సై యుగంధర్ గౌడ్ వలిగొండ సెప్టెంబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి




వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీ చేశారు వారు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినచో చట్టరీ చర్య తీసుకోబడును అని అన్నారు

ప్రజా గొంతుక

శనివారం28 సెప్టెంబర్2024

## విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేస్తే చట్ట

## రిత్య చర్యలు తప్పవు :: జిల్లాకలెక్టర్ దివాకర టి.ఎస్

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 27: విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై ఎవరైనా దాడులు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం తాడ్వాయి మండలం, దామరువాయి అటవీ ప్రాంతంలో, అటవీ శాఖకు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్రులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం అమానుషమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటు న్నామని, ప్రభుత్వ ఉద్యోగుల భద్రతపై ముందస్తు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సంఘటనపై పోలీస్ శాఖ అధికారులు కేసు నమోదు చేశారని, దాడి చేసిన వారిని త్వరలోనే గుర్తించి చట్టరీత్య చర్యలు తీసుకుంటా మని ఆయన తెలిపారు.

## కోరుట్ల వ్యవసాయ మార్కెట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్

# బాపూజీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో కార్యదర్శి యం. ప్రశాంత్,వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్ మరియు పాలకవర్గ సభ్యులు ఏనుగు బల్వంత్ రెడ్డి, అల్లాడి శ్రీనివాస్, శ్రీరాముల అమరెందర్, పల్లపు రాజు, పొతుగంటి వెంక గౌడ్, జక్కుల రాజం మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి యువతకు ఆదర్శం...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరాలకు ఆదర్శం ప్రాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపుజీ 109వ జయంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మెట్టుపల్లి పట్టణాలతోపాటు మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆచార్య లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ కోసం తన సొంత హాస్టల్ త్యాగం చేసి 97 సంవత్సరాల వయసులో ఢిల్లీలో తెలంగాణ కోసం పోరాటం చేసిన మహాయోధుడు బాపూజీ అని కొనియాడారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ కోరుట్ల మెట్టుపల్లి మల్లాపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం అంజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరుట్ల మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జెట్టి లింగం జిల్లా కిసాన్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు అంతడుపుల నర్సయ్య జమాల్ నల్ల రాజన్న మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం సత్యనారాయణ ఆడెపు మధు చింత రూపలత అశోక్ కోరుట్ల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత కస్తూరి రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణు మరి సహదేవ్ షేక్ మహమ్మద్ చదలు సత్యనారాయణ పేట భాస్కర్ నేమురి భూమయ్య రాజోజి సదానంద చారి గుంటుక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# యువత ఉపాధి రంగంలో రాణించాలి

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని పెద్ద గేట్ ప్రధాన చౌరస్తా మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా దండు వెంకట్,కొమ్ము బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన టీ క్లబ్ షాపును పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఉపాధి రంగంలో రాణించి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే రావాలని ఏమి లేదు. కాబట్టి వ్యాపార రంగంలో రాణించాలంటే ప్రతిభ ఉంటే చాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,సొసైటీ చైర్మన్ కనుక మొగులయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్,గోపాల్ నాయక్,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి ఆనందం,రవినాయక్, విట్టల్,ఎల్లయ్య,నాగని ఆంజనేయులు,ఐలగారి కృష్ణయ్య,మోత్కూర్ వెంకటేష్,రాములు,మేకుల యాదయ్య, భాను,గ్రామ యువకులు,ప్రవీణ్,తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛతా హి సేవా లో వరల్డ్ టూరిజం డే

పజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



స్వచ్ఛతా హి సేవా 2024 లో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మినీ ట్యాంక్ బండ్ పరిసరాలను శు భ్రపరిచారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన ర్ బట్టు తిరుపతి పాల్గొని మొక్కలు నాటరు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా కోరుట్లను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకోవచ్చు మున్సిపల్ కమిషనర్ తిరుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,రమేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ, జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద స్వాతంత్ర సమరయోధుడు, మాజీ మంత్రివర్యులు, న్యాయవాది, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలి,మలిదశ నిస్వార్ధ ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముందుగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, బీసీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి చలమల్ల నర్సింహులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, ప్రత్యేకతలు తెలంగాణ రాష్ట్ర తొలి దేశం మలి దశ ఉద్యమంలో తమ చివరి రక్తబొట్టు వరకు పోరాటం చేసిన మహా గొప్ప నాయకుడని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై, హక్కులకై నిరంతరం పోరాటాలు చేసి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో తన 95వ ఏట చలికాలం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్షలు చేయడం జరిగింది. అంతేకాదు తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మొట్టమొదటి నాయకుడని కొనియాడారు. మలి దశ ఉద్యమంలో హైదరాబాదులోని జలదృశ్యం వద్ద ఉన్న తన సొంత ఇంటిని టిఆర్ఎస్ పార్టీకి ఉచితంగా శాశ్వతంగా ఇచ్చారని, తొలి దశ ఉద్యమంలో అరెస్టు అయిన నాయకులకు కార్యకర్తలకు కోర్టులో ఉచితంగా వాదించి వారికి బెల్ ఇప్పించి జైలు నుండి విడిపించిన మహ నిస్వార్థ పోరాటల నాయకుడని అన్నారు. తన జీవితాన్ని మొత్తం తెలంగాణ యావత్ ప్రజలకే అంకితం చేసినాడు అని, వారిని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని, వారు తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాడని, వారిని స్మరించుకోవలసిన బాధ్యత తెలంగాణ ప్రజల అందరిపై ఉందని అన్నారు. వారి జీవిత చరిత్రను భావితరాలకు తెలియడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలు గా చేర్చాలని డిమాండ్ చేశారు. సూర్యాపేటలో వారి విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పెండం కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి యలగందుల సుదర్శన్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్,తెలంగాణ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ కుంట్ల ధర్మార్జున్,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు,తలమల్ల హస్సేన్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పట్ల శ్రీరాములు,పోపా జిల్లా అధ్యక్షులు మిరియాల గోపాల కృష్ణ, రిటైర్డ్ ప్రొఫెసర్ ఈపూరి సుదర్శన్, పద్మశాలి సంఘం మహిళ అధ్యక్షురాలు కనుకుంట్ల శారదా దేవి, చిదిరాల శోభరాణి, యూత్ జిల్లా అధ్యక్షులు మిట్ట కోల యుగంధర్, రజక ఎస్సీ సాధన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య, బీసీ నాయకులు తన్నీరు వాసుదేవ్, దాసరి వెంకన్న యాదవ్, సముద్రాల రాంబాబు, పున్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో దుర్గా నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



గణేశ్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో నిర్వహిస్తున్న దుర్గ నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులు, పాత్రికేయులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణేశ్ నవదుర్గ మండలి అధ్యక్షుడు కటుకం గణేష్ మాట్లడుతూ గణేశ్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో గత 47 సంవత్సరాలుగా దుర్గా శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు తొమ్మిది రోజుల పాటు శైలపుత్రి అలంకరణ, బ్రహ్మచారి అలంకరణ, చంద్ర ఘంట, కూష్మాండ, స్కంద మాత, కాత్యాయిని, కాళరాత్రి, మహ గౌరీ, సిద్ది ధాత్రి అవతారాలలో భక్తులకు దర్శమివ్వనున్నట్లు ఆయన తెలిపారు. కోరుట్ల పట్టణ, పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేసి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి ఆడువాల ప్రభాకర్, పూజారి రామ్ శర్మ, సభ్యులు కటుకం గంగారాం, సంకు అశోక్, చింతగింది సత్యనారాయణ, గాజుల రమేష్, చింత కృష్ణ, కటుకం రాజశేఖర్, విజయ్, కార్తీక్, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసాగర్‌రావుకెసిఆర్‌గతంలో నిన్నెందుకు పార్టీ నుండి సస్పెండ్ చేశాడు

## నిలదీసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యాసాగర్ రావు నీ గతంలో కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించాడో నియోజకవర్గ ప్రజలకు చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు . గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని దొంగ ఓటు వేశాడని ఆరోపిస్తూ టిఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మాజీఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను టీఆరెస్ పార్టీ నుండి బహిష్కరించిన విషయం నిజం కదా ఇది నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిన విషయమిది అలాంటిది నువ్వు రేవంత్ రెడ్డి మీద ఆరోపణలలు తీవ్రంగా ఖండిస్తున్నాం నాలుగు సార్లు నువ్వు ఎమ్మెల్యేగా గెలిచావు నీ కొడుకుని ఒకసారి గెలిపించారు ప్రజలు అంటున్నావు ఇన్ని రోజుల సమయంలో నువ్వు నియోజకవర్గంలో చేసిన ఒక్క అభివృద్ధి కార్యక్రమం చెప్పగలవా ఉన్న ఇంజనీరింగ్ కాలేజ్ ని తీసుకుపోయి హైదరాబాదులో పెట్టుకుని డబ్బులు సంపాదిస్తున్నావు ప్రజలకు నువ్వు చేసిన మేలు ఉంటే ఒకసారి చెప్పు నువ్వు చేసిన అభివృద్ధి పని ఒక్కటైనా కోరుట్ల ప్రజలకు చెప్పగలవా మరొకసారి మీరు రాష్ట్ర ముఖ్యమంత్రిపై నిరాధార ఆరోపణలు చేస్తే కోరుట్ల నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తగిన బుద్ధి చెప్తారని జువ్వాడి కృష్ణారావు హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలా ల వెంకటరెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సదానంద చారి నేమూరి భూమయ్య జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుస రాజేశ్వర్ మాజీ సర్పంచ్ పుల్ల కిష్ట గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ జాతీయ కార్యాలయంలో జరిగిన బీజేవైఎం సమావేశంలోపాల్గొన్న



## బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరోలి

ఢిల్లీ జాతీయ కార్యాలయంలో జరిగిన బీజేవైఎం సమావేశంలో పాల్గొని ప్రశాంగించడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి సునీల్ బాన్సల్,బీజేవైఎం జాతీయ అధ్యక్షులు తేజస్వి సూర్య పాల్గొని భవిషత్తు కార్యాచరణ పై చర్చించడం జరిగింది.

## తెలంగాణ ప్రభుత్వం పర్యాటక ఆధ్వర్యంలో, పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్ర::జెండా ఊపి విహారయాత్రను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 27: తెలంగాణ ప్రభుత్వం పర్యటశాఖ ఆధ్వర్యంలో, ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 సందర్భంగా, జిల్లాలోని వివిధ పాఠశాల విద్యార్థులను, విజ్ఞాన విహార యాత్రకు పర్యాటకశాఖ తరపున వెళ్లడం జరిగింది. శుక్రవారం జిల్లా కేంద్రంలో, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి జెండా ఊపి విహారయాత్రను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదేశాల మేరకు, పర్యాటక శాఖ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ క్రిస్మస్ సూర్య కిరణ్ పర్యవేక్షణలో, జవహర్ నగర్ లోని కేజీబీవీ, మదనపల్లిలోని కేజీబీవీ విద్యార్థులను వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, భద్రకాళి దేవాలయం, రామప్ప దేవాలయం ప్రదేశాలను చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, టూరిజం గైడ్స్ గోరంట్ల విజయకుమార్, వెంకటేష్, సేవా టూరిజం సభ్యులు శ్రీకాంత్ , మహేష్ పర్యాటక అభివృద్ధి సంస్థ హరిత హెూటల్ లక్నవరం రామప్ప సిబ్బంది శివ, రాము, ప్రవీణ్, శ్రావణ్ హటియా తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్తావరం పై దాడి

## ఎల్లాపూర్ ఊరగుట్టపై పేకాట ఆడుతున్న ఏడుగురుని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ మరియు హసన్ పర్తి పోలీసులు

వరంగల్, సెప్టెంబర్ 27 (ప్రజా గొంతుక):



టాస్క్‌ఫోర్స్ ఏసీపి మధుసూదన్ సూచనలతో పేకాట సమాచారం మేరకు, హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ ఉరి శివారు లో గల ఊరగుట్టపై పేకాట ఆడుతున్న వేషోజూ రాము, బాషబోయిన రాంబాబు, కుర్మ సురేష్, వల్లెపు నాగరాజు, రాపోలు శ్రీను, గోపరాజు కుమార్, ఎర్ర రాజు అనే (7)ఏడుగురుని టాస్క్‌ఫోర్స్ మరియు హసన్ పర్తి పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకొని 5,510/- రూపాయలు, పేక ముక్కలు మరియు స్కోరు కార్డ్ స్వాధీనం చేసుకుని విచారణ నిమిత్తం హసన్ పర్తి పోలీసులకు అప్పగించడం జరిగిందని టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్ రవి కుమార్ తెలిపారు.

# అలంపూర్,లోఅదనపుజూనియర్,సివిల్ జడ్జి కోర్టునుఏర్పాటుచేయాలని....



## హైకోర్ట్ జడ్జిని కలిసిన అలంపూర్,కోర్టున్యాయవాదులు. ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

తెలంగాణ హైకోర్ట్ జడ్జి మరియు జోగులాంబ గద్వాలజిల్లాఫోర్టుఫోలియో జడ్జి పుల్ల కార్తీక్ ను 27 09 2024 శుక్రవారం న,హైకోర్టుజడ్జి,కార్యాలయంలో అలంపూర్ న్యాయవాదుల సంఘం ఆద్యక్షులు మలిపెద్ది సురేష్,కుమార్ఆధ్వర్యంలో న్యాయవాదులు గవ్వలశ్రీనివాసులు,నర్సింహా,యాకోబు,నాగయ్య తదితరులు కలిసి అలంపూర్లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుఏర్పాటుచేయాలనీ వినతిపత్రంఅందజేశారు. అలంపుర్,కోర్టులోకేసులు వందల సంఖ్యలో పెండింగ్ ఉన్నాయని కక్షిదారులకు న్యాయం జరగాలంటే ఆలస్యం అవుతుందనీ అదనపు కోర్ట్ ఏర్పాటుతో సత్వర న్యాయం అందించిన వారం అవుతామని వారు హైకోర్టుజడ్జిదృష్టికి తీసుకెళ్లారు.అందుకు స్పందించిన హైకోర్ట్ జడ్జి కార్తీక్, ప్రధాన న్యాయ మూర్తి దృష్టికితీసుకొనివెళతాననివారికీతెలిపి,సత్వర ఏర్పాటుకుచర్యలుతీసుకొంటామని,సానుకూలంగా స్పందించారనిసురేష్ కుమార్,మీడియాకుతెలియజేశారు. ఈ,సందర్భంగాఅలంపూర్,కోర్టున్యాయవాదులుహైకోర్టుజడ్జికార్తీకుని,శాలువాతో ఘనంగా సత్కరించి అనంతరం జోగులాంబ అమ్మవారి ప్రసాదంవారిచేతులమీదుగాఅందజేశారు. ఈకార్యక్రమంలోతెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కొండారెడ్డి తదితరులుపాల్గొన్నారు

# నిరుద్యోగులు స్వయం ఉపాధిలో రాణించాలి

## మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో దండు వెంకట్, కొమ్ము బాలకృష్ణ సమక్షంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేసీఎల్ టి క్లబ్ షాపును పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగులు స్వయం ఉపాధిని కల్పించుకొని నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. మంచి శుభ్రతతో కూడిన రుచికరమైన టి,అందజేసి వినియోగదారులను ఆకట్టుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యువ నాయకలు తదితరులు పాల్గొన్నారు.

నూతన పెట్రోల్ బంకు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పల్లా.. స్థానిక నర్మెట ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా %ం ఎ బ% నూతన పెట్రోల్ బంకు ప్రారంభోత్సవానికి జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు ట్రాక్టర్ మరియు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శప్రాయం



**అనిల్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-**

ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన తొలి, మలి దశ పోరాటాల్లో కీలక పాత్ర పోషించడంతోపాటు తన జీవితాన్ని రాష్ట్ర సాధన కోసం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అనిల్ కుమార్ కొనియాడారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# తెలంగాణలో మొదలైన బొడ్డెమ్మ పండగ.



**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 27:**

తెలంగాణ ఆడబిడ్డలకు ఇష్టమైన పండుగ బొడ్డెమ్మ బతుకమ్మ పండుగలకు ముందు 3,5,9 రోజులు ఇలా ఒక్కో ప్రాంతంలో విధంగా ఈ పండుగను జరుపుకుంటారు. తెలంగాణ సాంప్రదాయం పాటించే ఆడపడుచులు, అక్క చెల్లెలు, మట్టితో చేసిన బొడ్డెమ్మలను పెట్టి, పూలతో అలంకరించి వాటి చుట్టూ తిరుగుతూ బొడ్డెమ్మ బొడ్డెమ్మ కోల్ బిడ్డలందరూ కోల్ అంటూ కోలాటం ఆడుతారు. తెలంగాణ సాంప్రదాయాలకు, చాటి చెప్పే పండుగ ఆడపడుచులు బొడ్డెమ్మ తర్వాత, బతుకమ్మ, సద్దుల బతుకమ్మ తో బతుకమ్మ పండగను తెలంగాణ అక్క చెల్లెలు ఆడపడుచులు అంగరంగ వైభవంగా తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది.

# అంకిత సంస్థ సేవలు అభినందనీయం...

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి ....
దోమ మండల ఎంఈఓ వెంకట్...
ప్రజా గొంతుక దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్





ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు కీట్స్ (బ్యాగ్ లు, మ్యాట్ లు, చెప్పులు) పంపిణి చేస్తున్న అంకిత స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని , చిన్నప్పుడే లక్ష్యాలను ఎంచుకుని చదువుకోవాలని దోమ మండల ఎంఈఓ వెంకట్ అన్నారు. అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బొం పల్లి, లింగన్ పల్లి,గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కిట్స్ ( బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థి పాఠశాల దశలోనే క్రమశిక్ష నేర్చుకోవాలని సూచించారు. ఇంటి దగ్గర తల్లిదండ్రులను, పాఠశాల లో ఉపాధ్యాయులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు కష్టపడి మిమల్ని చదివిస్తున్నారని, మీరు ఉన్నతంగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అంకిత సంస్థ బ్యాగులు, మ్యాట్ లు, చెప్పులు, పంపిణి చేయడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులకు అందజేసిన కిట్స్ తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంకిత సంస్థ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షఫీ, మాజీ ఎంపిటిసి రాములు, జర్నలిస్టు ఆంజనేయులు, ఎమ్మార్పీ శ్రీశైలం, పాఠశాల కమిటీ చైర్మన్ నసీమ బేగం, గ్రామ యువకులు రాము, యాదగిరి, ప్రవీణ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి "ఫోటో పెట్టడం హార్షనీయం"



41వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎండి యూసుఫ్ (తబ్బు)
వరంగల్, సెప్టెంబర్ 27 (ప్రజా గొంతుక):

రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లు, డివిజన్, మండల అధికారులకు ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల 41వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎండి యూసుఫ్ (తబ్బు) హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 7వ తేదీ లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ఫోటో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఎండి యూసుఫ్ (తబ్బు) ఒక ప్రకటన లో తెలిపారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**వలిగొండ సెప్టెంబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి.**

వలిగొండ మండల పరిధిలోని మూసి పరివాహ ప్రాంతంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న పట్టణ కేంద్రానికి చెందిన బొలుగుల. విష్ణు. ట్రాక్టర్ ను శుక్రవారం. పట్టుకున్నట్లు ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

# పద్మశాలి సంఘం,సక్సెస్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ




**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**

సూర్యాపేట జిల్లా పద్మశాలి సంఘం, సూర్యాపేట సక్సెస్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహన వర్గాల ఆశాజ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి నందు 200 మంది రోగులకు వారి సహాయకులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యమంలో సక్సెస్ సూర్యాపేట ఐసిఐ ప్రెసిడెంట్ పున్నవెంకన్న, సెక్రటరీ పోషం శివ, ఇంపాక్ట్ సభ్యులు కొంగరి ఉపేందర్ , గండే నాగరాజు పాల్గొన్నారుముఖ్య అతిథులు ,ఆహ్వానితులు రాష్ట్ర బిసి నాయకులు రిటైర్డ్ ప్రొఫెసర్ వీపురి సుదర్శన్ గారు,చలమల నరసింహ గారు, ఉపాధ్యసంఘం అధ్యక్షులు కస్తూరి కృష్ణ ప్రసాద్ గారు, పద్మశాలి సంఘం నాయకులు దూలం నగేష్ ,యన్నం ఉమాశంకర్,రాపోలు ఉపేందర్, పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు హెల్త్ చెకప్



**ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ సెప్టెంబర్ 27**

మహ్మదాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పనిచేసేపంచాయతీ కార్మికులకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహ్మదాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ చెకప్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ రహమత్ ఆధ్వర్యంలో 60 మందికి పైగా రక్త పరీక్ష, బీపీ, షుగర్ ఇతర వ్యాధుల పట్ల టెస్టులు నిర్వహించారు. రిపోర్టులు రెండు రోజులలో రానున్నాయని వారికి కావలసిన మందులు పంపిణీ చే యనన్నట్లు డాక్టర్ రహమత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, స్టాఫ్ నర్స్ లలిత, గాదిర్యాల పంచాయతీ కార్యదర్శి హాజీ , ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలు,ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రామానుజాపూర్ జిపి లెవెల్ పోషణ మాసం కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.




ములుగు సెప్టెంబర్ 27: ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం, రామానుజాపూర్ అంగన్వాడీ కేంద్రంలో గుంటూరుపల్లి,రామానుజాపూర్, చెంచుకాలనీ అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం రామానుజాపూర్ జిపి లెవెల్ పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు, ఎదిగే చిన్నపిల్లలు బలవర్ధక మైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోషణ మాసం గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, సునీత,పూజారాణి, గర్భిణి స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్2న ఎంగిలిపువ్వుబతుకమ్మ

12న విజయదశమి పండుగ
శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం
ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: అక్టోబర్ 2న ఎంగిలి పువ్వ బతుకమ్మ ప్రారంభమవు తుందని, స్థానిక శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు, అర్చక సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు వలివేటి వీరభద్ర శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వతారీకుగురువారందుర్గాదేవినవరాత్రిఉత్సవములుప్రారంభమై కలశస్తాపన జరుగుతుందని,10వతారీకుగురువారం దుర్గాష్టమి సద్దుల బతుకమ్మపండుగ,12వతారీకున శనివారం పండుగలలో అతి పెద్ద పండుగ విజయ దశమి దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసున్ని తొమ్మిది రోజులు యుద్ధం చేసి అతనిని వధించి విజయాన్ని పొందిన సందర్భంగా 10వ రోజున దక్షిణ భారతదేశంతో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో జరుపుకొనే పండుగ ను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయపద్ధంగా విజయదశమి(దసరాపండుగ)ను నిర్వహించుకోవాలని సూచించారు.

# పేద ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం పార్టీయే

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్**



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో సిపిఎం పార్టీ 16వ గ్రామ శాఖ మహాసభల సందర్భంగా ఎర్రజెండాను సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శాఖ కార్యదర్శి అయిన మహంకాళి జనార్ధన్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం పోచన్నపేట గ్రామంలోని పురవీధుల గుండా మహా ప్రదర్శన చేసి అనంతరం జరిగిన మహాసభలో కల్లెం నరసింహులు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ గారు మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం పార్టీ ఒకటేనని పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిందని మోడీ ప్రభుత్వం మూడు సార్లు అధికారంలోకి వచ్చిన పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని ఇచ్చినటువంటి హామీలను తుంగలో తొక్కి కార్పోరేట్ శక్తులకు పేద ప్రజలపై ధరల భారాలు మోపి పేద ప్రజలను నడ్డి విరుస్తున్నాడని అన్నారు అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఎన్నికల కంటే ముందు ఆరు గ్యారెంటీల పథకాన్ని తీసుకువచ్చినని 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు రేషన్ కార్డు లింక్ పెట్టి వాటిని పేదలకు అందకుండా చేస్తున్నాడని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేకమైన విధానాలకు సిపిఎం పార్టీ భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి మిన్నలపురం ఎల్లయ్య తాడెం రాములు మహంకాళి జనార్దన్ ఇంజ ఎల్లయ్య చింతపండు కిష్టయ్య శ్రీపతి మల్లయ్య పరదేశి సిద్ధులు మార్త వెంకటేశం వేముల రాణి తదితరులు పాల్గొన్నారు అనంతరం గ్రామ శాఖ మహాసభలో బత్తుల సిద్ధులను పార్టీ సభ్యులు శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# విగ్రహ ఏర్పాటుకు ఘనంగా కర్ర పూజ

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



హిందు వాహిని వారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల హై స్కూల్ ఎదురుగా నవరాత్రులు దుర్గామాతను నిలుపుటకు కర్ర పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజికవేత్త, కొత్తపెల్లి సతీష్ కుమార్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గామాత విగ్రహాన్ని రెండవ తేదీన ప్రతిష్ట చేయనున్నట్లు తెలియజేశారు. హిందూ వాహిని సభ్యులు మంచాల రాజశేఖర్ కక్కర్ల గణేష్ ,పడిగెల కరుణాకర్ రెడ్డి, శివకుమార్ ,అఖిల్ మాల, అఖిల్ మాల, ప్రశాంత్, మహేష్ దేవరకొండ,అరవింద్, తరుణ్,అజయ్,సిద్దు, తదితరులు పాల్గొనడం జరిగింది

# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ లు ఎన్నిక

**కామారెడ్డి ప్రతినిధి/ఎల్లారెడ్డి.ప్రజాగొంతుక 27 (కరుణాకర్ )**







ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఆయా మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లను నూతనంగా శుక్రవారం ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా

స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఎంపీ సురేష్ శేట్కార్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం.ఎల్లారెడ్డి టౌన్ లో గల ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ నందు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఎంపీ సురేష్ శేట్కార్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం జరిగింది.ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గా రజిత వెంకట్ రెడ్డి వైస్ చైర్మన్ గా రాజు ప్రమాణ స్వీకారం చేశారు. వారితో పాటు లింగంపేట్, నాగిరెడ్డి పేట్, ఎల్లారెడ్డి మండలాలకు చెందిన నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లుగా ప్రమాణ స్వీకారం చేశారు.

### ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ..!

ముందుగా ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన రైతులకు, అధికారులకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, పత్రిక మిత్రులకు శుభా కాంక్షలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ కి డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు. ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ అభివృద్ధి చెంది రాష్ట్రంలో ఉన్నతమైన స్థాయికి రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఎల్లారెడ్డి తో పాటు సదాశివనగర్, గాంధారిలో నూతన చైర్మన్ లను నియమించడం జరిగింది. సదాశివనగర్ గాంధారి కమిటీ చైర్మన్ లు ఎన్నికైన వారి గురించి మాట్లాడుతూ కేవలం సామాన్య కార్యకర్తలుగా ఉన్న పరమేష్, సంగ్య నాయకులకు చైర్మన్ పదవి ఇవ్వడం జరిగింది. సంగ్య నాయక్ సామాన్యమైన ఒక కార్యకర్త, మార్కెట్ కమిటీ చైర్మన్ అంటే ఎమ్మెల్యే తర్వాత అత్యున్నత పదవి ఆ పదవి కోసం ఎంతో మంది నా దగ్గరికి ఎన్నో విధాలుగా ప్రయత్నం చేశారు. అయినా నేను దేనికి లొంగకుండా నమ్మకమైన సామాన్య కార్యకర్త ను ప్రోత్సహించాలని సంగ్య నాయక్ కు చైర్మన్ పదవి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నా వెన్నంటి ఉండి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఏదో విధంగా పదవి ఇస్తాను. పదవి రానివారు ఎవ్వరు అధైర్య పడొద్దు. రానున్న రోజుల్లో ఇందిరమ్మ కమిటీలు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ ఎలక్షన్ రాబోతున్నాయి. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు ఇవ్వడం జరుగుతుంది. నా దగ్గర

ఎటు వంటి పైరవీలు పనిచేయవు కష్టపడ్డ వారికే పదవి బాధ్యతలు ఇవ్వడం జరుగుతుంది.మన నియోజకవర్గంలో చాలా మంది వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. వరి మక్కా పత్తి పంటలతో పాటు కొత్త రకమైన అధిక దిగుబడి అధిక లాభాల ను అందించే పంటలను వేయాలి. యువ రైతులకు ఎల్లప్పుడూ నా ప్రోత్సాహం ఉంటుంది. కొత్త రకమైన పంటలు సరికొత్త విధానాలతో పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చు. మనకు దగ్గరలోనే మారుతున్న దగ్గర అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ ఉంది. మీ కొడుకులకు బిడ్డలకు అగ్రికల్చర్ లో విద్యను అభ్యసించి సరికొత్త విధానాలను రూపొందించే విధంగా తయారు చేయండి. నేను కూడా అగ్రికల్చర్ కాలేజీ లో నే చదువుకున్నాను. నాకు కూడా వ్యవసాయం అంటే చాలా మక్కువ అన్నారు. నియోజకవర్గం లో నకిలీ విత్తనాలకు తావు లేకుండా, వరి కొనుగోలు విషయాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సరైన సమయంలో కొనుగోలు చేయాలని అధికారులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించమని చెప్తున్నాను. గత సంవత్సరంలో తెల్ల జొన్నల విషయంలో కూడా రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని అధికారులు సూచించడం జరిగింది.రైతులు రుణమాఫీ విషయంలో కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరిగేలా చర్యలు తీసుకుంటుంది. మన నియోజకవర్గంలో 29739 మందికి రుణమాఫీ ఇవ్వడం జరిగింది.రైతన్నకు పుష్కలంగా రెండు పంటలు పండే విధంగా ప్యాకేజీ 22 పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి తో ఇరిగేషన్ అధికారులతో నాలుగు గంటలు రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది.త్వరిత గతిన నిధులు మంజూరు చేసి మూడు ప్రాజెక్టులు మోతే కాటేవాడి బ్రిడ్జిలు పూర్తి చేసి ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు కరువు అనేది లేని ప్రాంతంగా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నాను.వీటితో పాటు పోచారం ప్రాజెక్టుకు ఉడిక తీత వివిధ అంశాలకు సంబంధించిన పనులపై సర్వే నిర్వహించాలని ఇరిగేషన్ మినిస్టర్ ని కోరడం జరిగింది. ఇటీవల కాలంలో పోచారం కెనాల్ కి రిపేర్ వస్తే ఆ పనులను కూడా పూర్తి చేయించాను.నేను గెలిచిన అంత తక్కువ కాలంలోనే ఎల్లారెడ్డి మున్సిపల్ లో ట్యాంక్ బండ్, పార్కు, టు ఫీడ్కో అమృత 2.0 ద్వారా ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మున్సిపల్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాను.అలాగే దసరా రోజు బృహొత్తరమైన కార్యక్రమాన్ని చేపడుతున్నాం. పేదల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే విధంగా దసరా రోజు డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ చేపడుతున్నాం. ఈ దసరా వాళ్ళ జీవితంలో మర్చిపోలేని రోజు అవుతుంది.ఇటీవల లింగంపేటలో 400 క్రితం నాటి పురాతన మెట్ల బావిని నా సొంత నిధులు 10 లక్షలతో బావిని పునరుద్ధరించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం జరిగింది. అలాగే ఎల్లారెడ్డి లో కూడా ఉన్న మెట్ల బావులను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాను.గాంధారి మండల కేంద్రంలో ఐదు ఎకరాలలో మినీ స్టేడియం తీసుకురావడం జరిగింది. మొన్న కురిసిన వర్షాలకు గ్రామాలలో వచ్చిన సమస్యలను వెను వెంటనే పూర్తి చేయిస్తూ అధికారులకు ఆదేశిస్తూ పరిష్కరించడం జరిగింది. గ్రామాలు పారిశుధ్య పనులను నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆరోగ్య ఎల్లారెడ్డిగా చేయాలని కృషి చేస్తున్నాను.ఎల్లారెడ్డి లో ఉన్న పేద ప్రజలకు ఆసరాగా ఉండాలని ఆరోగ్యపరంగాఎటువంటి ఆపద వచ్చిన ఎల్ఓసి, సీఎంఆర్ఎఫ్ ల ద్వారా పేద ప్రజలకు ఆసరాగా నిలుస్తున్నాము. నియోజకవర్గంలో నూతనంగా మరో అద్భుతమైన రోడ్డుకు శ్రీకారం చుట్టబోతున్నాము. కరీంనగర్ కామారెడ్డి ఎల్లారెడ్డి కే కే వై రోడ్డు, రోడ్డును త్వరగా ప్రారంభించాలని ఆర్ అండ్ బి మినిస్టర్ ని కోరడం జరిగింది. నియోజకవర్గ అభివృద్ధిలో నాతోపాటు పాలుపంచుకుంటున్న ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలియజేస్తూ నూతనంగా ఎన్నుకోబడిన మార్కెట్ కమిటీ చైర్మన్ లకు, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.